తాను ఏం మాట్లాడాలో
తెలిసిన వాడు తెలివైన వాడు
తాను ఏం మాట్లాడకూడదో
తెలుసుకోగలిగినవాడు వివేకవంతుడు
-స్వామి వివేకానంద

Truth of News

PRGI Reg No: APTEL/26/A4782

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్: మొఘల్ ఇర్షాద్ బేగ్



IRS PUBLICATIONS
irspublications12@gmail.com



అన్నమయ్య జిల్లా | సంపుటి: 01 | సంచిక : 361 | బుధవారం 22 జూలై 2026 | పేజీలు : 8 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi










# రాహుల్ గాంధీ అరెస్ట్...!

## సీజేపీ కార్యకర్తలపై పోలీసుల లాఠీ ఛార్జ్ ఖండించిన జన నాయకుడు





**న్యూఢిల్లీ - సూర్య వాస్తవం**

ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద విద్యార్థులు, సీజేపీ కార్యకర్తలపై పోలీసుల లాఠీ ఛార్జ్ ను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఖండించిన సంగతి తెలిసిందే ఈ క్రమంలోనే కేంద్ర విద్యాశాఖా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తో పాటు ప్రధాని మోదీ కూడా రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ప్రధాని నివాసం ముట్టడికి రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ, ఖర్గే తదితర నేతలు ప్రయత్నించారు. ఈ క్రమంలోనే దాదాపు 4 గంటలపాటు ప్రధాని నివాసం వద్ద హై టెన్షన్ వాతావరణం ఏర్పడింది. ఈ క్రమంలోనే రాహుల్ గాంధీతోపాటు పలువురు కాంగ్రెస్ నేతలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.రాహుల్ గాంధీతో పాటు మిగతా కాంగ్రెస్ నేతలను బలవంతంగా పోలీసులు అక్కడి నుంచి వేరే చోటికి వాహనాల్లో తరలించారు. పోలీసులను అడ్డుకునేందుకు కాంగ్రెస్ కార్యకర్తలు ప్రయత్నించారు. అంతుకుముందు, ప్రధాని మోదీ ఇంటి ముందు ధర్నా చేస్తున్న రాహుల్ గాంధీని కేంద్ర మంత్రి జితేందర్ సింగ్ కలిశారు. రాహుల్ తో కొద్ది సేపు మాట్లాడిన తర్వాత జితేందర్ సింగ్ అక్కడి నుంచి వెళ్లిపోయారు.

భద్రతా కారణాల రీత్యా అక్కడి నుంచి వెళ్లిపోవాలని రాహుల్ ను ఆయన కోరినట్లు తెలుస్తోంది. ఆ తర్వాత ఆయన విడుదల చేసిన ఒక ప్రకటనలో రాహుల్ గాంధీపై కీలక ఆరోపణలు చేశారు.



నిన్నటి లాఠీ ఛార్జీ చూసిన వారికి గుండెలు మండుతున్నాయి.నిద్ర పట్టడం లేదు. కళ్లలో నీళ్లు సుడులు తిరుగుతున్నాయి. ఒక్కొక్క లాఠీ దెబ్బ మరింత ఆగ్రహం కలిగిస్తోంది.......విద్యార్థులపై, అమ్మాయిలపై, యువతపై మేకులు గుచ్చిన లాఠీలతో పోలీసులు విరుచుకు పడటం, టియర్ గ్యాస్ వాడటం..సివిల్ డ్రెస్ లో కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు లాఠీలు పట్టుకుని దాడిచేయడం చూస్తుంటే కేంద్ర ప్రభుత్వ వైఖరి స్పష్టంగా అర్థం అవుతోంది.......నిన్నటి వరకూ కాక్రోచ్ యువత వంతు.. ఇప్పుడు యావత్ విద్యార్థుల తల్లిదండ్రులు........ ప్రతిపక్షాలు..ప్రజలు వంతు వచ్చింది.. అందుకే రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలు మౌనం దాల్చిన ప్రధాని ఇంటికి ఇలా ఆగ్రహంగా నడుస్తూ ...



విలక్షణ నటుడు ప్రకాష్ రాజ్ ఢిల్లీ వీధుల్లోకి దిగి కేంద్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. నీట్ పరీక్షల్లో జరిగిన అక్రమాలపై కాక్రోచ్ జనతా పార్టీ విద్యార్థి సంఘాలు చేపట్టిన నిరసనకు మద్దతుగా ఆయన జంతర్ మంతర్ వద్ద సంచలన వ్యాఖ్యలు చేశారు.ప్రకాష్ రాజ్ ఇటీవల న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద 'కాక్రోచ్ జనతా పార్టీ' (జజీపా) ఆధ్వర్యంలో విద్యార్థులు, సోనమ్ వాంగ్‌చుక్ చేపట్టిన నిరసనలకు, ఆందోళనలకు స్వయంగా హాజరై తన పూర్తి మద్దతును ప్రకటించారు.



పిల్లలు లేని మోడీకి వాళ్ల బాధ ఏం తెలుసు.. ఢిల్లీలో కాక్రోచ్ జనతా పార్టీ నేతలను కలిసి మద్దతు తెలిపిన తర్వాత ప్రధానిపై అరవింద్ కేజ్రీవాల్ విమర్శలు....




## ఇద్దరం రిలేషన్‌లో ఉన్నాం

- ఆమెనే నా రూమ్‌కు వచ్చింది
- ట్రైనీ ఐపీఎస్ సూసైడ్ నోట్‌లో సంచలన విషయాలు
- ట్రైనీ ఐపీఎస్ అధికారి ఉదయ్ కృష్ణారెడ్డి కేసు సరికొత్త మలుపు

2లో


సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి


# వెనక్కి తగ్గం

## - పోరాట స్ఫూర్తితో ఆందోళన ప్రదేశం తిరిగి స్వాధీనం

## - కేంద్ర మంత్రి రాజీనామాపై సీజేపీ స్పష్టం



**న్యూఢిల్లీ - సూర్య వాస్తవం**

కేంద్రమంత్రి రాజీనామా చేసేవరకు పోరాటానికి వెనుకడుగు వేసేదేలేదని సీజేపీ స్పష్టం చేసింది. మోడీ ప్రభుత్వ అణచివేత చర్యలను పోరాట స్ఫూర్తితో అధిగమించి, ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసన తెలిపిన ప్రదేశాన్ని నేతలు తిరిగి స్వాధీనం చేసుకున్నారు. పార్లమెంట్ మార్చ్ అనంతరం పోలీసులు, కేంద్ర బలగాలు కూల్చివేసి, సీల్ చేసిన ఎస్ఎఫ్ఐ క్రాంతి కార్నర్‌తో సహా నిరసన టెంట్లను మంగళవారం గంటల వ్యవధిలోనే పునరుద్ధరించారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా కోరుతూ చేపట్టిన ఆందోళన నుంచి వెనుకడుగు వేయబోమని సీజేపీ నేతలు ప్రకటించారు. 20న చేపట్టిన పార్లమెంట్ మార్చ్‌లో పాల్గొన్న వేలాది మంది విద్యార్థులను పోలీసులు, కేంద్ర బలగాలు దారుణంగా కొట్టాయి. గాయపడిన వారికి ఢిల్లీలోని వివిధ ఆస్పత్రుల్లో చికిత్స అందిస్తున్నారు. వారిలో కొందరి పరిస్థితి విషమంగా

- మిగతా 2లో..

## సకల సౌకర్యాలతో త్వరలో 500 "తల్లీ--బిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనాలు

- "తల్లీ--బిడ్డ ఎక్స్‌ప్రెస్" నూతన వాహనాలను పరిశీలించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
- సకల సౌకర్యాలతో త్వరలో అందుబాటులోకి 500 కొత్త వాహనాలు
- ఏటా సుమారు 2.75 లక్షల మంది బాలింతలకు ప్రయోజనం



2లో

## ఎడ్యుకేషన్ హబ్‌గా కొడంగల్

- నెలలో ఒకరోజు సైట్‌కి వస్తా.. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు
- భూ సేకరణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి
- నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల అదనపు పంపులను పూర్తి చేయాలి : సీఎం రేవంత్ రెడ్డి
- నియోజకవర్గ అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్ష
- పనులు వేగవంతం చేయాలని ఆదేశం



**కొడంగల్- సూర్య వాస్తవం**

కొడంగల్ ఎడ్యుకేషన్ హబ్‌గా మారనుందనీ, నియోజకవర్గంలోని ప్రతి ప్రాజెక్టుపై నెలవారీ పురోగతిని ఎప్పటికప్పుడూ తనకు తెలియ జేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

- మిగతా 3లో..

# సకల సౌకర్యాలతో త్వరలో 500 "తల్లీ--బిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనాలు

**- "తల్లీ--బిడ్డ ఎక్స్‌ప్రెస్" నూతన వాహనాలను పరిశీలించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు**

**- సకల సౌకర్యాలతో త్వరలో అందుబాటులోకి 500 కొత్త వాహనాలు**

**- ఏటా సుమారు 2.75 లక్షల మంది బాలింతలకు ప్రయోజనం**

**దొరవారిసత్రం- సూర్య వాస్తవం :** రాష్ట్రంలో మాతా--శిశు సంక్షేమానికి అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోన్న ప్రభుత్వం. గర్భిణులు, బాలింతలు,నవజాత శిశువులకు మరింత నాణ్యమైన,సురక్షితమైన రవాణా సేవల్ని అందించేందుకు కొత్తగా"తల్లి--బిడ్డ ఎక్స్‌ప్రెస్" వాహనాలను అందుబాటులోకి తెస్తోంది. ఈ వాహనాలను సోమవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సీఎం క్యాంపు కార్యాలయంలో పరిశీలించారు.ఈ సందర్భంగా కార్యక్రమం కోసం సిద్ధం చేసిన వాహనాల రూపకల్పన,భద్రతా ప్రమాణాలు,తల్లి--శిశువులకు కల్పించిన ప్రత్యేక సౌకర్యాలు,వాహనాలపై రూపొందించిన బ్రాండింగ్ నమూనాలను ముఖ్యమంత్రి క్షుణ్ణంగా పరిశీలించారు.ప్రజలకు ఈ సేవలపై స్పష్టమైన అవగాహన కలిగేలా,ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాన్ని ప్రతిబింబించేలా రూపొందించిన బ్రాండింగ్ డిజైన్లకు ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారు. "అందుబాటులోకి 500 వాహనాలు":-ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవించిన బాలింతలు, వారి నవజాత శిశువులు,సహాయకులను ఉచితంగా వారి ఇళ్లకు చేర్చడంతో పాటు అధిక ప్రమాద గర్భిణులు,తీవ్ర రక్తహీనతతో బాధపడే గర్భిణులకు వైద్య పరీక్షల నిమిత్తం ఆసుపత్రులకు వచ్చే గర్భిణులకు ఈ వాహనాలతో రవాణా సేవలు అందించనున్నారు.ఈ కార్యక్రమం కోసం రాష్ట్రవ్యాప్తంగా 500 ప్రత్యేక ఎస్ యువి /ఎంయు వి వాహనాలను వినియోగించనున్నారు. ప్రతి సంవత్సరం సుమారు 2.75 లక్షల మంది బాలింతలు ఈ సేవల ద్వారా ప్రయోజనం పొందనున్నారు.

**"రియల్ టైమ్ పర్యవేక్షణకు జీపీఎస్ వ్యవస్థ"**

వాహనాల్లో తల్లీ--శిశువుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేకంగా సౌకర్యాలను కల్పించారు. వెనుక సీట్లలో సీటు బెల్టులు,బాలింతలు సులభంగా ఎక్కేందుకు ఫుట్‌రెస్ట్, ఎయిర్ కండిషనింగ్,ఫస్ట్ ఎయిడ్ కిట్,ఫైర్ సేఫ్టీ పరికరాలు ఏర్పాటు చేశారు. అదేవిధంగా ప్రతి వాహనంలో జీపీఎస్ ట్రాకింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయడం ద్వారా రియల్ టైమ్ పర్యవేక్షణకు అవకాశం కల్పించారు.వాహనాల పరిశీలన సందర్భంగా అధికారులు కార్యక్రమం అమలు విధానం,వాహనాల నిర్వహణ, రాష్ట్రవ్యాప్తంగా సేవల విస్తరణపై ముఖ్యమంత్రికి వివరించారు.వాహనాలపై అధికారిక స్టిక్కరింగ్ పూర్తి చేసి,రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో వీటి సేవలు అందించనున్నారు.ఈ కార్యక్రమంలో వైద్య, ఆరోగ్య-కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి శ్రీ వీరపాండ్యన్,ఐఏఎస్ ఆ శాఖ ఉన్నతాధికారులు, జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్ హెచ్ యం) అధికారులు పాల్గొన్నారు.

# ఇద్దరం రిలేషన్‌లోఉన్నాం

**- ఆమెనే నా రూమ్‌కు వచ్చింది**

**- ట్రైనీ ఐపీఎస్ సూసైడ్ నోట్‌లో సంచలన విషయాలు**

**- ట్రైనీ ఐపీఎస్ అధికారి ఉదయ్ కృష్ణారెడ్డి కేసు సరికొత్త మలుపు**

**హైదరాబాద్ - సూర్య వాస్తవం :**

ప్రస్తుతం ఎర్రగడ్డలోని ప్రైవేట్ ఆస్పత్రిలో ఆయన పరిస్థితి విషమంగా ఉండగా.. ఘటనకు ముందు ఆయన రాసిన సూసైడ్ నోట్ సంచలనంగా మారింది. అందులో తన ఆత్మహత్యకు నలుగురు కారణమని పేర్కొంటూ, సదరు మహిళా అధికారితో ఏడాదిగా ఉన్న రిలేషన్ గురించి కీలక విషయాలను ప్రస్తావించారు. హైదరాబాద్‌లోని జాతీయ పోలీస్ అకాడమీలో తోటి మహిళా ట్రైనీ ఐపీఎస్ అధికారిణిపై వేధింపుల ఆరోపణల కేసు ఊహించని మలుపు తిరిగింది. ఈ కేసులో ప్రధాన ఆరోపణలు ఎదుర్కొంటున్న ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి ఆత్మహత్యాయత్నానికి పాల్పడటం తీవ్ర కలకలం రేపింది. ప్రస్తుతం ఆయనను ఎర్రగడ్డలోని ఒక ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. అయితే ఈ ఘటనకు ముందు ఉదయ్ కృష్ణారెడ్డి రాసిన సూసైడ్ నోట్ ఇప్పుడు సంచలనంగా మారింది. ఈ లేఖలో ఆయన పలు కీలక విషయాలను ప్రస్తావించారు.

**సూసైడ్ నోట్‌లో సంచలన విషయాలు**

తన ఆత్మహత్యకు నలుగురు వ్యక్తులు కారణమంటూ ఉదయ్ కృష్ణారెడ్డి తన సూసైడ్ నోట్‌లో తెలిపారు. "నా తోటి బ్యాచ్‌మేట్‌తో గత ఏడాది కాలంగా నేను రిలేషన్‌లో ఉన్నాను. పెళ్లి జరిగిన తర్వాత కూడా మా మధ్య ఈ రిలేషన్ కొనసాగింది. ఆమె తనంతట తానుగానే నా రూమ్‌కు వచ్చేది. దీనికి సంబంధించిన పూర్తి వీడియో ఆధారాలు, డిజిటల్ సాక్ష్యాలు నా మొబైల్ ఫోన్‌లో భద్రంగా ఉన్నాయి. ఈ విషయాన్నే సదరు మహిళా ట్రైనీ ఐపీఎస్ భర్తకు కూడా నేను స్వయంగా వివరించాను. నా దగ్గరున్న ఆధారాలన్నీ నా ఫోన్‌లోనే ఉన్నాయి" అని ఉదయ్ కృష్ణారెడ్డి ఆ లేఖలో సంచలన నిజాలను బయటపెట్టారు.

**అసలు కేసు నేపథ్యం ఏమిటి..?**

కర్ణాటకకు చెందిన 30 ఏళ్ల మహిళా ట్రైనీ ఐపీఎస్ అధికారిణి అత్తాపూర్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదుతో ఈ వివాదం వెలుగు చూసింది. ఉదయ్ కృష్ణారెడ్డి తనకు అసభ్యకర సందేశాలు పంపుతూ వేధించాడని, అంతటితో ఆగకుండా గదిలోకి లాక్కెళ్లి జుట్టు పట్టుకుని గొంతు నులిమి, మెడపై కత్తిపెట్టి ప్రాణ బెదిరింపులకు గురిచేశాడని ఆమె ఫిర్యాదులో తెలిపారు. తన వ్యక్తిగత వీడియోలను రికార్డు చేసి, వాటిని తన భర్తకు పంపుతూ బ్లాక్‌మెయిల్ చేస్తున్నాడని ఆరోపించారు. ఈ ఫిర్యాదు ఆధారంగా అత్తాపూర్ పోలీసులు ఉదయ్ కృష్ణారెడ్డిపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మరోవైపు ఎన్‌పీఏ ప్రివిలేజ్ కమిటీ ప్రాథమిక విచారణ చేపట్టి.. సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా మహిళా అధికారిణి ఆరోపణల్లో నిజముందని నిర్ధారించడంతో ఉదయ్ కృష్ణారెడ్డిని తాత్కాలికంగా సస్పెండ్ చేసింది.

# ఎడ్యుకేషన్ హబ్‌గా కొడంగల్

(మొదటిపేజీ తరువాయి)

ఇక నుంచి నెలలో ఒకరోజు సైట్‌లో ఉండి.. పనులపై సమీక్షిస్తానని స్పష్టం చేశారు. పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. మంగళవారం వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం దుద్యాల మండలం హకీంపేట్‌లోని ఎడ్యుకేషన్ హబ్‌ను సీఎం రేవంత్‌రెడ్డి సందర్శించారు. ఎడ్యుకేషన్ హబ్‌లో ఇంజినీరింగ్ కాలేజీ, హాస్టల్ నిర్మాణ పనులు, వెటర్నరీ కాలేజీ, ప్రభుత్వ మెడికల్, నర్సింగ్, ఫిజియోథెరపీ, పారా మెడికల్ కాలేజీ నిర్మాణ పనులను పరిశీలించారు. పనుల్లో జాప్యంపై అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం అభివృద్ధి పనులపై అధికారులతో ముఖ్యమంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనుల్లో అలసత్వం వహించొద్దని అధికారులకు సూచించారు. ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరించినా, తప్పుడు సమాచారం ఇచ్చినా సస్పెన్షన్‌కు వెనకాడొద్దన్నారు.

భూములు కోల్పోయిన రైతులకు ప్లాట్ల కేటాయింపులో జాప్యంపై సీఎం మండిపడ్డారు. వారంలోగా ప్లాట్ల పట్టాలు లబ్దిదారులకు అందజేయాలని ఆదేశించారు. మక్తల్ - నారాయణపేట- కొడంగల్ ఎత్తిపోతల పథకానికి అదనపు పంపుల ఏర్పాటుకు అవసరమైన సివిల్ పనులన్నింటినీ వర్క్ ఆర్డర్ ఇచ్చి పూర్తి చేయాలన్నారు. భూసేకరణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, సెప్టెంబర్‌లోగా భూసేకరణ పూర్తి చేయాలని తెలిపారు. అవసరమైతే ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి భూసేకరణ పూర్తి చేయాలని చెప్పారు. మూడవ పంపు ఏర్పాటుకు అవసరమైన సివిల్ పనులన్నీ జరిగాయా లేదో క్షేత్రస్థాయికి వెళ్లి తనిఖీ చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఫేజ్ -1 పనులు డిసెంబర్ వరకు పూర్తి చేస్తామని ఇంజినీరింగ్ అధికారులు సీఎంకి తెలపగా.. డిసెంబర్ 2027 వరకు ప్రతినెలా ఎంత మేర పనులు పూర్తి చేయగలుగుతారో సంతకాలతో సహా వివరాలు సమర్పించాలని అన్నారు.

**ఔటర్ రింగ్‌రోడ్డు నిర్మాణంలో సమన్వయంతో పనిచేయాలి**

రంగారెడ్డి- వికారాబాద్- నారాయణపేట ఔటర్ రింగ్ రోడ్ల నిర్మాణంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో చర్చించి డిజైన్లు రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. రోడ్‌కు సంబంధించిన భూసేకరణ సెప్టెంబర్ 2026 లోగా పూర్తి చేస్తామని కలెక్టర్లు తెలిపారు. భూసేకరణ పూర్తయిన వెంటనే టెండర్ ప్రాసెస్ మొదలు పెట్టాలని అన్నారు. భూసేకరణలో భాగంగా రైతులను ఒప్పించి కాన్సెంట్ అవార్డుకు వెళితే రైతులకు ఎక్కువగా నిధులు వచ్చే అవకాశంపై అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్లు ఈ విషయంపై సమన్వయం చేయాలని సీఎం ఆదేశించారు. ఆగస్టు 15, 2028 లోగా పనులు పూర్తి చేసి ప్రారంభానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కొడంగల్ నియోజకవర్గంలో చేపట్టనున్న మల్టీ పర్పస్ ఇండస్ట్రియల్ పార్కులపైనా సమీక్ష నిర్వహించారు. దుద్యాల ఇండస్ట్రియల్ పార్కు గురించి అధికారులతో చర్చించారు. ఇండస్ట్రియల్ పార్క్‌కు అవసరమైన భూసేకరణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. ఇండస్ట్రియల్ పార్కుల నిర్మాణంలో టీజీఐఐసీ చురుకైన పాత్ర పోషించాలని తెలిపారు. భూసేకరణ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే , అక్టోబర్‌లో పనితీరు ఆధారంగా అవసరమైతే కలెక్టర్లను బదిలీ చేస్తామని హెచ్చరించారు.

జిల్లా కలెక్టర్లు క్షేత్ర స్థాయిలో భూసేకరణ పూర్తి చేయాలన్నారు. కొడంగల్ నియోజకవర్గంలో ఎడ్యుకేషన్ హబ్, ఇండస్ట్రియల్ పార్కులు ఏర్పాటు చేయడం వల్ల హైదరాబాద్ నుంచి కూడా విద్యార్థులు ఇక్కడికి వచ్చి చదువుకునేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఇందుకు రోడ్లు, మౌలిక సదుపాయాలన్నీ కల్పించాల్సి ఉంటుందన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు రామ్మోహన్‌రెడ్డి, బుయ్యాని మోహన్ రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ దాన కిషోర్, ఫైనాన్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ వికాస్ రాజ్, హౌసింగ్ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ వీపీ గౌతమ్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ సెక్రెటరీ టీకే శ్రీదేవి, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ క్రిస్టినా జెడ్ చోంగ్తు, సీఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీధర్, ఇరిగేషన్ అండ్ కమాండ్ ఏరియా డెవలప్‌మెంట్ సెక్రెటరీ శ్రీధర్, టీజీఐఐసీ ఎండీ శశాంక, కడా స్పెషల్ ఆఫీసర్ వెంకట్ రెడ్డి, రాష్ట్రస్థాయి ఇంజనీర్ ఇన్ చీఫ్‌లు, సంబంధిత శాఖల హెచ్‌ఓడీలు తదితరులు పాల్గొన్నారు.

# వెనక్కి తగ్గం

(మొదటిపేజీ తరువాయి)

ఉంది. తలకు గాయమైన 20 ఏండ్ల విద్యార్థి ఆర్ఎంఎల్ ఆస్పత్రి ఐసీయూలో ఉన్నారు. గాయపడిన వారిని పరామర్శించడానికి సీజేపీ, విద్యార్థి సంఘ నేతలను పోలీసులు అనుమతించడం లేదు. చికిత్స పొందుతున్న వారిపై, పరామర్శించడానికి వచ్చేవారిపై తప్పుడు కేసులు నమోదు చేస్తున్నారు. కొందరు గాయాలను సైతం లెక్కచేయకుండా జంతర్ మంతర్ వద్దే ఉండిపోయారు.

సుమారు 70 మంది నిరసనకారులను అదుపులోకి తీసుకున్నట్టు పోలీసులు వెల్లడించారు. రాజధానిలో దాదాపు 3,000 మందికి పైగా సాయుధ భద్రతా సిబ్బందిని కేంద్రం మోహరించింది. పోలీసుల అదుపులో ఉన్న సోనమ్ వాంగ్‌చుక్ నిరాహార దీక్షను 25వ రోజుకు కొనసాగించారు. ఆయన డిమాండ్లను అంగీకరించే వరకు వెనక్కి తగ్గబోనని ప్రకటించారు. జంతర్ మంతర్ వద్ద సీజేపీ, విద్యార్థి సంఘాలు చేపట్టిన ఆందోళన 32 రోజు మంగళవారం కొనసాగింది.మంగళవారం జంతర్ మంతర్ వద్ద పెరుగుతున్న నిరసనకారులలో పాటు ఆత్మహత్య చేసుకున్న మహారాష్ట్రకు చెందిన ఒక నీట్ అభ్యర్థి బంధువులు కూడా ఉన్నారు. వారు ఈ ఏడాది మొదటి పరీక్షకు సంబంధించిన అడ్మిట్ కార్డు కాపీని పట్టుకుని కనిపించారు. సోమవారం నిరసనకారులపై లాఠీ చార్జ్ చేయడమే కాకుండా 10 ఏండ్ల బాలుడిని సైతం కొట్టడంతో పలువురు ఆందోళన కారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం పిల్లలు అని కూడా చూడకుండా దౌర్జన్యం చేయడమేంటంటూ పోలీసుల తీరును పలువురు తీవ్రంగా తప్పుడుతున్నారు. పోలీసులు కొడుతుంటే సదరు బాలుడు భయంతో పరుగులు తీస్తున్న దృశ్యం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

**వామపక్ష ఎంపీల మద్దతు**

అణచివేత, పోలీసుల క్రూరత్వానికి వ్యతిరేకంగా విద్యార్థులు, యువత ఒంటరిగా లేరని ప్రకటిస్తూ, వామపక్ష ఎంపీలు, నాయకులు జంతర్ మంతర్ వద్ద నిరసన ప్రదేశానికి చేరుకున్నారు. కేంద్ర ప్రభుత్వానికి ఈ నాయకుల రాక ఒక బలమైన హెచ్చరిక అయింది. రక్తసిక్తమైన ఈ నిరసనలో ప్రతిపక్ష నాయకులు వారి బలాన్ని పూర్తిస్థాయిలో కూడగట్టడంతో ఢిల్లీలో నిరసన తీవ్రరూపం దాల్చింది. సీపీఐ(ఎం) ఎంపిలు అమ్రారామ్, కె. రాధాకృష్ణన్, జాన్ బ్రిట్టాస్, వి. శివదాసన్, ఎఎ రహీమ్, ఎస్ వెంకటేశన్, ఆర్. సచ్చిదానందం, సీపీఐ ఎంపీలు పి. సంతోష్ కుమార్, పీపీ సునీర్, కె సుబ్బరాయన్, కేరళ కాంగ్రెస్ (ఎం) ఎంపీ జోస్ కె మణి జంతర్ మంతర్ వద్ద నిరసన చేపట్టారు. సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కేను, గాయపడిన విద్యార్థులను ఎంపీలు కలుసుకున్నారు. పోలీసుల చర్యపై పార్లమెంటులో అమిత్ షా ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. అలాగే, విద్యార్థులు, యువతపై జరిగిన భయానక దాడులు, అరాచకాలకు కేంద్ర హోం మంత్రి అమిత్ షానే బాధ్యులని స్పష్టం చేశారు. ప్రజల్లో పెరుగుతున్న ఆగ్రహాన్ని, అసహనాన్ని కేంద్ర ప్రభుత్వ అణచివేత చర్యలు అడ్డుకోలేవని స్పష్టం చేశారు. నిరసనకారులను కలవకుండా పోలీసులు సీపీఐ(ఎం) నాయకులను అడ్డుకున్నారు. వారిని ఆపే క్రమంలో కె. రాధాకృష్ణన్ చేతికి స్వల్ప గాయమైంది. ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రులు అరవింద్ కేజ్రీవాల్, అతిషి, ఎన్సీపీ అధినేత శరద్ పవార్, శివసేన ఎంపీలు సంజయ్ రౌత్, అరవింద్ సావంత్ కూడా జంతర్ మంతర్‌కు చేరుకుని సంఘీభావం తెలిపారు.

**మేదాంతకు వాంగ్‌చుక్ తరలింపు**

ఢిల్లీ హైకోర్టు ఆదేశం తర్వాత పర్యావరణ కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్‌ను మంగళవారం సాయంత్రం సఫ్దర్‌జంగ్ ఆస్పత్రి నుంచి గురుగ్రామ్‌లోని మేదాంతకు తరలించారు.

**ఢిల్లీ పోలీస్ ప్రధాన కార్యాలయాన్ని ముట్టడిస్తాం**

నిర్బంధంలో ఉన్నవారిని న్యాయవాదులు కలిసేందుకు అనుమతి ఇవ్వకపోతే, ఢిల్లీ పోలీస్ ప్రధాన కార్యాలయం వెలుపల రాత్రి 8 గంటలకు శాంతియుత ధర్నా చేపడతామని సీజేపీ ప్రతినిధులు అశుతోష్ రాంకా, దీపక్ బలియాన్, సౌరవ్ దాస్ ప్రకటించారు. ప్రకటన వెలువడిన కొద్ది సేపటికే అదుపులోకి తీసుకున్న వారిందరిని పోలీసులు విడుదల చేశారు.

**ఐదు ఎఫ్ఐఆర్‌లు నమోదు**

ఢిల్లీ పోలీసులు ఐదు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. పోలీసులు, భద్రతా దళాలపై?దాడులు, పోలీసు, ప్రభుత్వ వాహనాల ధ్వంసం, ప్రజా ఆస్తుల ధ్వంసం వంటి నేరాలపై ఈ ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. ఈ ఘటనల్లో మొత్తం 118 మంది భద్రతా సిబ్బంది గాయపడ్డారని పేర్కొన్నారు. ఇందులో కొందరు సీనియర్ అధికారులు కూడా ఉన్నారు. ఇప్పటివరకు 70 మందికిపైగా ఆందోళనకారుల్ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కన్నాట్ ప్లేస్ పోలీస్ స్టేషన్, పార్లమెంట్ స్ట్రీట్ పోలీస్ స్టేషన్‌తోపాటు ఇతర పోలీస్ స్టేషన్లలో ఈ ఐదు ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. అనుమతి లేకుండా డ్రోన్లు ఎగరేయడం, హింసకు కుట్ర పన్నడం, ?సిబ్బందిపై దాడి చేయడం, ప్రభుత్వ ఆస్తుల ధ్వంసం వంటి వాటిపై కూడా కేసు నమోదు చేశారు.

**విద్యార్థులను పరామర్శించిన నేతలు**

పార్లమెంట్ మార్చ్‌లో పోలీసులు, కేంద్ర బలగాల క్రూరత్వ చర్యలతో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న విద్యార్థులు, యువతను వివిధ పార్టీల నేతలు పరామర్శించారు.

ఆర్ఎంఎల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారిని రాహుల్ గాంధీ, ఎంపీలు ప్రియాంక గాంధీ, కేసీ వేణుగోపాల్ పరామర్శించారు. ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రులు అరవింద్ కేజ్రీవాల్, అతిషి, ఎంపీ సంజయ్ సింగ్ తదితరులు పరామర్శించారు. కేంద్ర మంత్రి జేపీ నడ్డా కూడా పరామర్శించారు.

# అదుపు తప్పుతోంది!

**- పశ్చిమాసియాలో ఉధృతమైన పోరు**

**- చమురు నౌకలపై టెహ్రాన్ దాడులు**

**- పేలుళ్లతో దద్దరిల్లిన ఇరాన్ నగరాలు**

**- సౌదీకి షాక్ ఇచ్చిన హౌతీలు**

**- మూతపడిన బాబ్ అల్**

**-- మందెబ్ జలసంధి**

**- మరింత తీవ్రమవుతున్న ఇంధన సంక్షోభం**

**టెహ్రాన్-సూర్య వాస్తవం**

పశ్చిమాసియాలో వరుసగా పదో రోజు రాత్రి కూడా దాడులు కొనసాగాయి. దాడులు, ప్రతి దాడులతో దద్దరిల్లిపోతున్న పశ్చిమాసియాలో పరిస్థితి అదుపు తప్పే ప్రమాదం పొంచి ఉంది. హార్ముజ్ జలసంధిలో మరో రెండు వాణిజ్య నౌకలపై మంగళవారం ఇరాన్ దాడి చేసింది. దీంతో ఆ నౌకలలోని సిబ్బంది ప్రాణభయంతో పరుగులు తీశారు. మరోవైపు ప్రపంచ ఇంధన సంక్షోభాన్ని మరింత తీవ్రతరం చేస్తూ ఎర్ర సముద్రంలో సౌదీ అరేబియా నౌకలను హౌతీలు దిగ్బంధించారు. ఎర్ర సముద్రానికి దక్షిణం వైపు ఉన్న బాబ్ అల్-మందబ్ జలసంధిలో సౌదీ నౌకలకు ప్రవేశం లేదని హౌతీల ప్రతినిధి ఒకరు స్పష్టం చేశారు. గత దశాబ్ద కాలంగా యెమన్‌ను అన్యాయంగా సౌదీ దిగ్బంధించిందని, అందుకే ఈ చర్యకు పూనుకున్నామని చెప్పారు. హౌతీల చర్యపై సౌదీ అరేబియా స్పందిస్తూ అంతర్జాతీయ చట్టానికి అనుగుణంగా తమ నౌకల రక్షణ కోసం అవసరమైన చర్యలు తీసుకుంటామని చెప్పింది. హౌతీల కుట్రను భగ్నం చేసేందుకు తమ సైన్యం సిద్ధంగా ఉన్నదని యెమన్ ప్రకటించింది. హౌతీల తాజా నిర్ణయంతో మధ్యప్రాచ్యంలో పోరు మరో మలుపు తిరిగింది.

**దాడులు... ప్రతి దాడులు**

అమెరికా సేనలు వరుసగా పదో రోజు రాత్రి కూడా దాడి చేసినప్పటికీ హార్ముజ్‌పై ఇరాన్ తన పట్టును ఏ మాత్రం సడలించలేదు. జలసంధిలోని ఓమన్ తీరంలో ఓ చమురు ట్యాంకర్‌పై మంగళవారం ఉదయం దాడి చేసింది. దీంతో అందులోని సిబ్బంది పడవలో పరారయ్యారు. జలమార్గంలో సోమవారం మరో రెండు పడవలపై దాడి చేసింది కూడా తామేనని ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) ప్రకటించింది. హార్ముజ్‌లో జరుగుతున్న దాడుల నేపథ్యంలో వాణిజ్య నౌకల రాకపోకలు బాగా తగ్గిపోయాయి. అమెరికా దాడులకు ప్రతిగా బహ్రైన్, కువైట్, జోర్డాన్ దేశాలపై ఇరాన్ క్షిపణులు, డ్రోన్లతో విరుచుకుపడింది. బహ్రైన్‌లోని షేక్ ఇసా వైమానిక స్థావరంలో ఉన్న అమెరికా సైనిక లక్ష్యాలపై కూడా దాడులు జరిగాయి. బహ్రైన్, కువైట్‌లలోని గగనతల రక్షణ వ్యవస్థలు, రాడార్ కేంద్రంపై ఐఆర్‌జీసీ దాడులు చేసింది. బహ్రైన్‌లో అమెరికాకు చెందిన అమెజాన్ కంపెనీ మౌలిక సదుపాయాల పైనా దాడి జరిగింది. ఇరాన్ దాడుల నేపథ్యంలో బహ్రైన్, కువైట్, జోర్డాన్‌లు గగనతల రక్షణ వ్యవస్థలను క్రియాశీలకం చేశాయి. అమెరికా సేనలు సోమవారం రాత్రి నుంచి ఇరాన్‌లోని సైనిక కమాండ్ కేంద్రాలు, డ్రోన్ ప్రయోగ స్థావరాలను లక్ష్యంగా చేసుకొని దాడులు జరిపాయి. బందర్ అబ్బాస్, తబ్రిజ్, బుషెహర్ సహా దేశంలోని పలు ప్రాంతాలపై అమెరికా దాడులు చేసిందని ఇరాన్ మీడియా తెలిపింది. పలు ప్రాంతాలలో పేలుడు శబ్దాలు వినిపించాయి.

**వంద మంది గాయపడ్డారు : అంగీకరించిన పెంటగాన్**

ఈ నెల 7 నుంచి ఇరాన్ జరుపుతున్న దాడులలో సుమారు వంద మంది సైనిక సిబ్బంది గాయపడ్డారని పెంటగాన్ అంగీకరించింది. అయితే వీరిలో చాలా మందికి స్వల్ప గాయాలు మాత్రమే అయ్యాయని, 96 శాతం మంది తిరిగి విధులకు హాజరయ్యారని పెంటగాన్ ప్రతినిధి సియాన్ పార్నెల్ చెప్పారు. కాగా అమెరికా -- ఇరాన్ మధ్య ఘర్షణలు మొదలైన తర్వాత తొలిసారిగా రక్షణ మంత్రి పీట్ హెగ్‌సేథ్ మంగళవారం కాంగ్రెస్ ఎదుట హాజరయ్యారు. ఇదిలావుండగా మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న అమెరికన్లకు ట్రంప్ ప్రభుత్వం హెచ్చరికలు జారీ చేసింది. 'ప్రపంచవ్యాప్తంగా ఉన్న అమెరికా దౌత్య కేంద్రాలను లక్ష్యంగా ఎంచుకున్నారు. ఇరాన్, దానికి మద్దతు ఇచ్చే గ్రూపులు వివిధ దేశాలలోని అమెరికా ప్రయోజనాల పైన, స్థావరాల పైన దాడి చేయవచ్చు. కాబట్టి ప్రపంచవ్యాప్తంగా ఉన్న అమెరికన్లు అప్రమత్తంగా ఉండాలి' అని సామాజిక మాధ్యమంలో విదేశాంగ శాఖ సూచించింది.

Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in



# రాహుల్ గాంధీ అరెస్ట్...!












## 20వ వార్డు రోడ్డు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిన ఎమ్మెల్యే కందికుంట



**కదిరి – సూర్య వాస్తవం :** కదిరి పట్టణంలోని 20వ వార్డులో ఎన్నో సంవత్సరాలుగా అధ్వాన్నంగా ఉన్న రహదారి కారణంగా స్థానిక ప్రజలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సందర్భంలో ఈ మార్గంలో ఎస్టీ హాస్టల్, ప్రభుత్వ పాఠశాల, ఫంక్షన్ హాల్ ఉండటంతో ప్రతిరోజూ వందలాది మంది ఈ రహదారిని ఉపయోగిస్తున్నారు. ఎన్నో ప్రభుత్వాలు మారినా ఈ సమస్యను పట్టించుకోలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ చొరవతో ఈ రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టారు దీని తో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. “మా సమస్యను గుర్తించి పరిష్కరించిన ఎమ్మెల్యే కి మా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు ,ఈ రోడ్డు పూర్తయితే విద్యార్థులు, మహిళలు, వృద్ధులు, ప్రజలందరికీ ఎంతో ఉపశమనం కలుగుతుంది” అని స్థానికులు తెలిపారు. ఈ సందర్భంగా కదిరి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్ మాట్లాడుతూ, “మేము విమర్శల రాజకీయాలు చేయమని ,అభివృద్ధే మా లక్ష్యంగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ప్రజలకు ఉపయోగపడే పనులకే ప్రాధాన్యత ఇస్తున్నారని పేర్కొన్నారు. కదిరి పట్టణం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలనే సంకల్పంతో పనిచేస్తున్నారని,ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ ముందుకు సాగుతున్న ఎమ్మెల్యే ప్రతి ఒక్కరూ అండగా నిలవాలి” అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, ముద్దంశెట్టి శివశంకర్, మోపురిశెట్టి చంద్రశేఖర్, నటేష్, మస్తాన్, రఘునాథ్ రెడ్డి, డంకన ఆచారి, నాగ, టోపీ రమణ తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డ్‌కు త్వరలో విముక్తి

**- రూ.550 కోట్లతో రాష్ట్రవ్యాప్తంగా 107 వ్యర్థాల ప్రాసెసింగ్ కేంద్రాలు:**

**- స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరాం**



**అనంతపురం సిటీ – సూర్య వాస్తవం:** రాష్ట్రంలో డంపింగ్ యార్డులు లేకుండా చేయాలనే లక్ష్యంతో రూ.550 కోట్ల వ్యయంతో 107 వ్యర్థాల ప్రాసెసింగ్ కేంద్రాలను (వేస్ట్ ప్రాసెసింగ్ ప్లాంట్లు) ఏర్పాటు చేయనున్నట్లు స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరాం తెలిపారు. మంగళవారం సాయంత్రం అనంతపురం నగరంలోని డంపింగ్ యార్డును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గత వైకాపా ప్రభుత్వ హయాంలో చెత్తపై పన్నులు విధించడంతో పాటు సుమారు 1.50 కోట్ల టన్నుల వ్యర్థాలను శాస్త్రీయంగా నిర్వహించకుండా వదిలేశారని విమర్శించారు. అనంతపురం నగరంలోని డంపింగ్ యార్డులో పేరుకుపోయిన సుమారు 3.50 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను ఆగస్టు నాటికి పూర్తిగా తొలగించేలా చర్యలు చేపడుతున్నామని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, అనంతపురం నగరపాలక సంస్థ కమిషనర్ జస్వంతరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభాకర్ చౌదరిని కలిసిన ఆర్యవైశ్య సంఘం నాయకులు



**పామిడి– సూర్య వాస్తవం:** స్థానిక పామిడి పట్టణంలోని ఆర్యవైశ్య సంఘం నాయకులు భోగేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ పిఆర్ కె బాబు ఆధ్వర్యంలో టీడీపీ సీనియర్ నాయకులు గుత్తి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రభాకర్ చౌదరిని మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్థానిక వ్యాపార సమస్యలు, వ్యాపార వర్గాల అభివృద్ధి, సామాజిక సేవా కార్యక్రమాలు, పట్టణాభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై విస్తృతంగా చర్చించారు. ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించేందుకు పరస్పర సహకారంతో ముందుకు సాగాలని నిర్ణయించారు. అలాగే పామిడి పట్టణ అభివృద్ధి, వ్యాపారులకు అనుకూల వాతావరణం కల్పించడం, యువతకు ఉపాధి అవకాశాలు పెంపొందించే అంశాలపై కూడా ఆయనతో అభిప్రాయాలు పంచుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ తన వంతు సహకారం అందిస్తానని ప్రభాకర్ చౌదరి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకాష్, రంజిత్ కుమార్, హరి, శ్రీనివాసులు, జనసేన వేణు, సందీప్,ప్రశాంత్, రఘు ప్రకాష్, రంజిత్ కుమార్, శశి కుమారు,శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాదర్బార్‌కు విశేష స్పందన

**- ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్**



**అనంతపురం సిటీ – సూర్య వాస్తవం:** రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ రామ్ నగర్‌లోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం వరుసగా రెండో రోజు నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. జిల్లా నలుమూలల నుంచి వివిధ సమస్యలతో వచ్చిన ప్రజలు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు మంత్రి పయ్యావుల కేశవ్‌ను కలిసి తమ వినతిపత్రాలను సమర్పించారు. భూ సమస్యలు, రెవెన్యూ అంశాలు, పింఛన్లు, గృహ నిర్మాణం, తాగునీటి సౌకర్యం, రహదారుల అభివృద్ధి, విద్యుత్, వైద్య సేవలు, ఉపాధి తదితర అంశాలపై ప్రజలు తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ప్రతి వినతిని మంత్రి స్వయంగా పరిశీలించి, సమస్యల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సంబంధిత శాఖల అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, ప్రజల సమస్యలను ప్రాధాన్యతతో తీసుకుని త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పరిష్కారం అయ్యే వరకు ప్రతి వినతిపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని అధికారు లకు సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రజలకు పారదర్శకమైన, జవాబు దారీతనంతో కూడిన పాలన అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా వారి సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించే వేదికగానే ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థుల సంక్షేమమే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యం..

**- విద్యార్థుల భవిష్యత్ ఆరోగ్య రక్షణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక ప్రాధాన్యత**

**- రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమంతో డిజిటల్ హెల్త్ రికార్డుల ప్రారంభం..**

**- వసతి గృహ విద్యార్థులకు మెటీరియల్ పంపిణీలో మంత్రి సత్యకుమార్ యాదవ్**



**శ్రీ సత్య సాయి బ్యూరో – సూర్య వాస్తవం :** విద్యార్థుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. ధర్మవరం పట్టణంలోని సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహంలో మంగళవారం నిర్వహించిన వసతి గృహ విద్యార్థులకు మెటీరియల్ పంపణీ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ పాల్గొని వసతి గృహ విద్యార్థిని, విద్యార్థులకు ట్రంక్ బాక్సులు, స్టీల్ ప్లేట్లు, గ్లాసులు, బెడ్‌షీట్లు, కార్పెట్లు, టిఫిన్ టవల్స్, స్వెటర్లు, నైట్ డ్రెస్సులు తదితర అవసరమైన సామగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ... విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం ఎంతో కీలకమైందని తెలిపారు. చిన్న వయస్సులోనే విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం ద్వారా జన్యుపరమైన లోపాలు, వ్యాధులు, పోషకాహార లోపాలు, అభివృద్ధి సమస్యలు వంటి 46 రకాల ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి సకాలంలో చికిత్స అందించే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. అలాగే, ప్రతి విద్యార్థికి డిజిటల్ హెల్త్ రికార్డు అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు తెలిపారు. ఇకపై ఆరోగ్య వివరాలను కాగితాల రూపంలో భద్రపరచాల్సిన అవసరం లేకుండా, మొబైల్ ఫోన్‌లోనే జీవితాంతం అందుబాటులో ఉండే విధంగా డిజిటల్ హెల్త్ రికార్డు నిర్వహించబడుతుందని చెప్పారు. విద్యార్థి పాఠశాల దశ నుంచి ఉన్నత విద్య, ఉద్యోగం, భవిష్యత్ జీవితంలో కూడా ఆరోగ్య వివరాలు సులభంగా అందు బాటులో ఉండటం వల్ల మెరుగైన వైద్య సేవలు పొందేందుకు ఇది ఎంతో ఉపయోగపడుతుందని వివరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమం, విద్య, ఆరోగ్యం, వసతి సదుపాయాల మెరుగుదలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తెలిపారు.



ప్రతి విద్యార్థి ఆరోగ్య వంతంగా, ఉన్నత లక్ష్యాలను సాధించేలా ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు. విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు విద్యతో పాటు ఆరోగ్యంపైనా ప్రత్యేక శ్రద్ధ వహించాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ సూచించారు.

# బయో మెడికల్ వ్యర్థాల నిర్వహణలో నిర్లక్ష్యం సహించం

**- చైర్మన్ పట్టాభిరామ్**

**- ప్రభుత్వ ఆసుపత్రిలో పారిశుద్ధ్యం, వైద్య సేవలపై సమీక్ష సమావేశం**



**అనంతపురం సిటీ – సూర్య వాస్తవం :** నగర ప్రభుత్వ ఆసుపత్రిలో పారిశుద్ధ్యం, వైద్య సేవల మెరుగుదలపై మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్‌తో కలిసి అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, జనసేన నాయకులు స్వచ్ఛ ఆంధ్ర డైరెక్టర్ భవాని రవికుమార్,పాల్గొన్నారు. ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్యులు, వైద్య సిబ్బంది, శానిటేషన్ సిబ్బందితో నిర్వహించిన ఈ సమావేశంలో రోగులకు అందుతున్న వైద్య సేవలు, పారిశుద్ధ్య నిర్వహణ, పరిశుభ్రమైన వాతావరణం కల్పించడం, సిబ్బంది సమన్వయంతో పనిచేసే విధానంపై సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి నాణ్యమైన వైద్య సేవలు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. ఆసుపత్రి పరిసరాలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, పారిశుద్ధ్య నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.

**బయో మెడికల్ వ్యర్థాల నిర్వహణలో నిర్లక్ష్యం సహించం: చైర్మన్ పట్టాభిరామ్**

స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛాంధ్ర లక్ష్యాల సాధనలో ప్రభుత్వ ఆసుపత్రులు ఆదర్శంగా నిలవాలని పేర్కొన్నారు. పరిశుభ్రతను నిరంతర ప్రక్రియగా కొనసాగిస్తూ ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అధికారులు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో బయో మెడికల్ వ్యర్థాల నిర్వహణలో లోపాలు చోటుచేసుకుంటే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్ హెచ్చరించారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అధికారులు, వైద్యులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌తో పాటు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు హాజరయ్యారు. ఇటీవల ఆసుపత్రిలో బయో మెడికల్ వ్యర్థాల తరలింపులో నిర్లక్ష్యం జరిగినట్లు గుర్తించామని, ఇలాంటి ఘటనలు పునరావృతమైతే బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఆసుపత్రిలో శానిటేషన్, పరిశుభ్రత ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని, రోగులకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

# యువ క్రీడాకారుల విజయాలు రాష్ట్రానికి గర్వకారణం

**- ప్రతిభకు గుర్తింపు... క్రీడాకారులకు ప్రోత్సాహమే ప్రభుత్వ ధ్యేయం**
**- మంత్రి సత్యకుమార్ యాదవ్**



**శ్రీ సత్య సాయి బ్యూరో - సూర్య వాస్తవం, జూలై 21:** యువ క్రీడకారుల విజయాలు రాష్ట్రానికి గర్వకారణం అని రాష్ట్ర వైద్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. ధర్మవరం పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయంలో మంగళవారం రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించిన ధర్మవరం కరాటే క్రీడాకారులను ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ... ధర్మవరం యువత జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరచడం ప్రతి ఒక్కరికీ గర్వకారణమని అన్నారు. క్రీడల ద్వారా క్రమశిక్షణ,



ఆత్మవిశ్వాసం, ధైర్యసాహసాలు పెంపొందుతాయని, అలాంటి విలువలను సమాజానికి అందిస్తున్న కరాటే శిక్షకులు, విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. సిరిపి వెంకటేష్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో, తమిళనాడు సో-క్యోకుషిన్ సంస్థ పరిధిలో నిర్వహించిన కార్యక్రమంలో ధర్మవరంకు చెందిన క్రీడాకారులు పాల్గొని గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించడం విశేషమని మంత్రి కొనియాడారు. నిర్వాహకులు అందించిన వివరాల ప్రకారం, 2026 ఏప్రిల్ 26న హైదరాబాద్, తెలంగాణలో నిర్వహించిన గిన్నిస్ వరల్డ్ రికార్డు కార్యక్రమంలో అకాడమీకి చెందిన విద్యార్థులు పాల్గొని ఈ అరుదైన ఘనతను సాధించారు.

**ఈ విజయానికి మార్గదర్శకులైన మాస్టర్లు:**
సిరిపి వెంకటేష్, ఎ. రామచంద్ర సి. వేణు (పెనుకొండ), జ్యోతి ), వన్నూరు స్వామి (గుంతకల్).
వీరందరి శిక్షణ, ప్రోత్సాహంతో ధర్మవరంకు చెందిన విద్యార్థులు గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించి జిల్లాకు, రాష్ట్రానికి మంచి గుర్తింపు తీసుకువచ్చారని మంత్రి ప్రశంసించారు. ఈ ఘనత సాధించిన విద్యార్థుల్లో ఎన్. వేద శ్రీ, భరత్, చందన, పునీత్, వాయున్, లోకేష్, యశ్వంత్, వంశీ కృష్ణ, హేమంత్, విజయ్, ప్రణవి, లాస్య, నమ్రత సాయి, సలోని కుమారి, భావిత, ఇందు, సిరి, వంశిక, ఐశ్వర్య, లావిక్ తదితరులు ఉన్నారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రతి క్రీడాకారుడిని అభినందించి, భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని మరిన్ని విజయాలు సాధించి ధర్మవరం పేరును ప్రపంచవ్యాప్తంగా నిలబెట్టాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తోందని, ప్రతిభావంతులైన క్రీడాకారులకు అవసరమైన ప్రోత్సాహం అందించేందుకు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా క్రీడాకారులు, శిక్షకులు మంత్రి సత్యకుమార్ యాదవ్ గారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఆయన చేతుల మీదుగా సన్మానం పొందడం తమకు మరింత ఉత్సాహాన్నిచ్చిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు, కరాటే శిక్షకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.



## వైయస్ జగన్ కలిసిన పామిడి పట్టణ కన్వీనర్, వైసిపి నాయకులు

**పామిడి- సూర్య వాస్తవం:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని పామిడి పట్టణ కన్వీనర్ నాగూరు ఈశ్వర్ రెడ్డి తాడేపల్లిలోని ఆయన నివాసంలో మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పామిడి పట్టణంతో పాటు స్థానిక పార్టీ పరిస్థితులు, కార్యకర్తల చైతన్యం, ప్రజా సమస్యలు తదితర అంశాలపై జగన్మోహన్ రెడ్డి ఆరా తీసినట్లు నాగూరు ఈశ్వర్ రెడ్డి తెలిపారు. రానున్న స్థానిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, ప్రజల మధ్య నిరంతరం ఉంటూ పార్టీ సిద్ధాంతాలను విస్తృతంగా తీసుకెళ్లాలని దిశానిర్దేశం చేసినట్లు పేర్కొన్నారు.పార్టీ కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ స్థానిక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ముందుకు సాగాలని జగన్మోహన్ రెడ్డి సూచించినట్లు నాగూరు ఈశ్వర్ రెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సూరి, బొట్టు రామచంద్ర, మహేశ్వర్ రెడ్డి. తుల్లా బాయ్. ఎర్ర గౌస్. వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా రిజిస్ట్రేషన్ శాఖ ప్రైవేటీకరణను ఆపాలి

**- డాక్యుమెంట్ రైటర్ల నిరసన**



**అనంతపురం సిటీ - సూర్య వాస్తవం :** రాష్ట్ర ప్రభుత్వం రిజిస్ట్రేషన్ శాఖను ప్రైవేటీకరించే ప్రయత్నా లను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ అనంతపురం జిల్లా దస్తావేజుల డాక్యుమెంట్ రైటర్లు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, ప్రైవేటీ కరణ వల్ల వేలాది మంది డాక్యుమెంట్ రైటర్ల జీవనోపాధి దెబ్బ తింటుందని ఆందోళన వ్యక్తం చేశారు. డాక్యుమెంట్ రైటర్ల ప్రతినిధులు మాట్లాడుతూ, రిజిస్ట్రేషన్ శాఖలో ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెంటనే ఉప సంహరించుకోవాలని, తమ ఉపాధికి భరోసా కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం తమ డిమాండ్లను పట్టించుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## జైన్ పాఠశాలలో విద్యార్థులకు క్యాబినెట్ ఎన్నికలు



**కదిరి - సూర్య వాస్తవం :** పట్టణ పరిధిలోని బేరిపల్లి లోని జైన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు క్యాబినెట్ ఎన్నికలు మంగళవారం నిర్వహించారు, ఎన్నికల నిర్వహణలో భాగంగా పాఠశాల హై స్కూల్ కోఆర్డినేటర్ బాలాజీ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు విద్యార్థి స్థాయి నుండే ఎన్నికల పట్ల వారి విధుల బాధ్యతలు గురించి ప్రాథమిక స్థాయి నుండి వారికి ఓటు హక్కు పై అవగాహన కల్పిస్తూ వారి భవిష్యత్తు కార్యాచరణను అధ్యయనం పై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. విద్యతోపాటు సాంఘిక, రాజకీయ, రంగాలలో అవగాహన కల్పించడమే మా ధ్యేయం అని తెలిపారు, అనంతరం విద్యార్థులకు ఎన్నికలలో గెలుపొందే వారి కి వారి విధుల బాధ్యతలను వివరించారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో కరస్పాండ్ సాగర్ ,కోఆర్డినేటర్ భాగ్యలక్ష్మి, పాఠశాల సీనియర్ మేనేజరు సరస్వతి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## మిడ్ పెన్నార్ దక్షిణ కాలువ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



**శింగనమల - సూర్య వాస్తవం :** నియోజకవర్గంలో మిడ్ పెన్నార్ దక్షిణ కాలువపై రూ.3 కోట్లకు పైగా వ్యయంతో చేపట్టిన ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ పనులను ఎమ్మెల్యే బండారు శ్రావణి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కాలువ పనుల పురోగతిపై నీటిపారుదల శాఖ అధికారులను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే, ఈ నెలాఖరులోగా పనులను పూర్తిచేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. రాబోయే పంట కాలానికి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కాలువ పనులను సకాలంలో పూర్తి చేసి సాగునీటిని అందుబాటులోకి తీసుకురావాలని అధికా రులను ఆదేశించారు. అదేవిధంగా, కాలువలో 3.200 కి.మీ వద్ద ఉన్న ఐరన్ బ్రిడ్జి ఆధునీకరణ పనులకు అవసరమైన అంచనాలను తక్షణమే సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సాగునీటి వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఎమ్మెల్యే తెలిపారు.

## రిజిస్ట్రేషన్ సేవలు యథావిధిగా కొనసాగుతున్నాయి

**- పామిడి సబ్ రిజిస్ట్రార్**




**పామిడి- సూర్య వాస్తవం:** జి.ఓ.ఎం.ఎస్. నెం. 30, 396 ద్వారా రిజిస్ట్రేషన్ శాఖను లేదా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను ప్రైవేటీకరించడం లేదని పామిడి సబ్ రిజిస్ట్రార్ స్పష్టం చేశారు. ప్రజలకు మరింత పారదర్శకంగా సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన సమయపాలన సేవలు అందించేందుకు మాత్రమే రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన అన్ని చట్టబద్ధ అధికారాలు, పత్రాల పరిశీలన, పత్రాల నమోదు, రికార్డుల నిర్వహణ తదితర విధులు యథావిధిగా సబ్ రిజిస్ట్రార్ మరియు రిజిస్ట్రేషన్ శాఖ ఆధీనంలోనే కొనసాగుతాయని పేర్కొన్నారు. ప్రభుత్వ డేటా లేదా ప్రజల ఆస్తుల వివరాలు ఏ ప్రైవేట్ సంస్థకు బదిలీ చేయబడవని, డేటా భద్రతపై వ్యక్తమవుతున్న ఆందోళనలు పూర్తిగా నిరాధారమైనవని వెల్లడించారు. డాక్యుమెంట్ రైటర్ల పెన్‌డౌన్ కార్యక్రమం నేపథ్యంలో కూడా జిల్లాలోని అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి రిజిస్ట్రేషన్ సేవలను నిరంతరంగా అందిస్తున్నట్లు తెలిపారు.అందువల్ల ప్రజలు అసత్య ప్రచారాలు, అపోహలను నమ్మకుండా అవసరమైన వివరాల కోసం సంబంధిత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను సంప్రదించాలని, తమ ఆస్తుల రిజిస్ట్రేషన్ సేవలను యథావిధిగా పొందవచ్చని పామిడి సబ్ రిజిస్ట్రార్ సూచించారు.



## కేజీబీవీ హాస్టల్ భవనం ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే గుమ్మనూరు

**పామిడి- సూర్య వాస్తవం:** మండల కేంద్రమైన పామిడి పట్టణంలోని 1.కోటి 60లక్షల వ్యయంతో నిర్మించబడిన కస్తూరిబా గాంధీ బాలికల జూనియర్ కళాశాల హాస్టల్ భవనాన్ని మంగళవారం గుంతకల్లు శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం, అతని తనయుడు గుత్తి, పామిడి ఇన్చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమిప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలలో భాగంగా దీనిని నిర్మించామని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కళాశాలకు ఆటస్థలం మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే మండలంలో డిగ్రీ కళాశాల ఎంతో అవసరమని దీని ప్రతిపాదన చాలా ఏళ్లుగా పెండింగ్లో ఉందని, ఇక్కడ డిగ్రీ కళాశాల ఏర్పడితే మూడు మండలాలకు చెందిన ఇంటర్ పాస్ అయిన విద్యార్థులకు ఎంతో అనుకూలిస్తుందని, డిగ్రీల చదువు కోసం జిల్లా కేంద్రానికి పోలేక ఆడపిల్లలు చదువులు మానేస్తున్నారని ప్రజలు,నాయకులు విన్నవించుకున్నారు. సాయి శక్తులా కృషిచేస్తానని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జయరాం, ఈశ్వర్, ప్రిన్సిపాల్ సౌభాగ్యలక్ష్మి, తహసిల్దార్ షర్మిల, ఎంపీడీవో ప్రభాకర్, డిప్యూటీ ఎంపీడీవోలు అస్వర్తనాయుడు, రంగనాయకులు, ఏపీవో ఆది నారాయణమ్మ, ఆర్ఐ గాయత్రి, తదితర అధికారులు, విద్యార్థులు,వారి తల్లిదండ్రులు, పలువురు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీచర్ కాలనీలో చోరీ



**పామిడి- సూర్య వాస్తవం:** స్థానిక పామిడి పట్టణంలోని టీచర్స్ కాలనీలో (మంజుటాకీస్ సమీపంలో )నివాసం ఉంటున్న నరేంద్ర ఈ నెల 15న తన భార్యతో కలిసి తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్లారు. దర్శనం ముగించుకుని మంగళవారం ఉదయం ఇంటి చేరుకున్న కుటుంబ సభ్యులు ఇంటి తాళాలు పగులగొట్టబడి తలుపులు తెరచి ఉండటం గమనించారు. వెంటనే ఇంటిలోకి వెళ్లి చూడగా బీరువా తెరవబడి అందులోని వస్తువులు చెల్లాచెదురుగా పడి ఉండటంతో చోరీ జరిగినట్లు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు వెంటనే సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. బాధితుడి వివరాల మేరకు నగదు రూ.65వేలు, 5 తులాల బంగారం, ఒకటిన్నర కేజీ వెండి అపహరణకు గురైనట్లు పోలీ సులకు ఫిర్యాదు చేశారు. జరిగిన సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు..

## సర్ కార్యక్రమంపై ఆటోలో ప్రచారం




**గుత్తి - సూర్య వాస్తవం :** గుత్తి పట్టణంలో జన విజ్ఞానవేదిక ఆధ్వర్యంలో మాజీ జిల్లా అధ్యక్షు డు వెంకట్రామిరెడ్డి, నాయ కులు మంగళవారం ఆటో ద్వారా సర్ కార్యక్రమంపై వార్డు వార్డు తిరు గుతూ అవగాహన కల్పించారు.ప్రజలు ఈ నెల 24 లోపు బిఎల్ఓలు ఇచ్చిన ఫారం నింపి వారికి అందించాలని లాయర్ పరమేశ్వర్ రెడ్డి కో రారు.వార్డు వార్డు తిరుగుతూ ఈ ప్రచారాన్ని నిర్వహించారు.

# విద్యార్థుల కన్నీటి గాధ





- పార్లమెంట్ ముట్టడికి యత్నం.. దేశ రాజధానిలో ఉద్రిక్తత
- రాజధానిని కమ్మేసిన పొగ!" విద్యార్థి ఉద్యమం ఉధృతం..
- ఢిల్లీలో హై అలర్ట్ --
- నిరసనకారులపై పోలీసుల చర్యలు, దేశవ్యాప్తంగా చర్చకు దారి
- పార్లమెంట్ వైపు కదిలిన వేలాది మంది యువత.. అడుగడుగునా అడ్డుకున్న పోలీసులు
- మండి హౌస్, జంతర్ మంతర్, పటేల్ చౌక్, జన్‌పథ్, పార్లమెంట్ స్ట్రీట్‌లో భారీ నిర్బంధాలు
- లాఠీచార్జ్, టియర్ గ్యాస్‌తో చెదరగొట్టిన పోలీసులు.. పలువురికి గాయాల
- పరీక్షల లీకేజీలపై ఆగ్రహం.. విద్యాశాఖ మంత్రి రాజీనామా డిమాండ్‌తో ఉద్యమం
- పార్లమెంట్ చుట్టూ అభేద్య భద్రత.. సరిహద్దుల వద్ద కూడా కట్టుదిట్టమైన తనిఖీలు
- బారికేడ్లు, వాహనాల తనిఖీలతో హై అలర్ట్‌లో జాతీయ రాజధాని





దేశ రాజధాని న్యూఢిల్లీ మరోసారి భారీ నిరసనలకు వేదికగా మారింది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తొలి రోజున "ఛలో పార్లమెంట్ " పిలుపుతో వేలాది మంది యువత, విద్యార్థులు, సామాజిక సంస్థల ప్రతినిధులు రాజధానికి చేరుకోవడంతో కేంద్ర ఢిల్లీ ప్రాంతమంతా ఉద్రిక్తంగా మారింది. నిషేధాజ్ఞలు అమల్లో ఉన్నప్పటికీ నిరసనకారులు పార్లమెంట్ వైపు కదలడంతో పోలీసులు భారీ ఎత్తున వారిని అడ్డుకుని అదుపులోకి తీసుకున్నారు.

మండి హౌస్, జంతర్ మంతర్, జన్‌పథ్, పటేల్ చౌక్, పార్లమెంట్ స్ట్రీట్, రైల్ భవన్, రైసీనా రోడ్ ప్రాంతాలు నిరసనలతో కిక్కిరిశాయి. భారీ బారికేడ్లు ఏర్పాటు చేసినప్పటికీ పలుచోట్ల నిరసనకారులు వాటిని దాటి ముందుకు వెళ్లేందుకు ప్రయత్నించడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులు పలుమార్లు హెచ్చరికలు జారీ చేసినప్పటికీ పరిస్థితి అదుపు తప్పడంతో లాఠీచార్జ్, టియర్ గ్యాస్ ప్రయోగించి గుంపులను చెదరగొట్టారు. పోలీసుల అధికారిక సమాచారం ప్రకారం సుమారు 70 మందిని అదుపులోకి తీసుకున్నారు. ఘర్షణల్లో వందకు పైగా పోలీసు సిబ్బందితో పాటు పలువురు నిరసనకారులు కూడా గాయపడినట్లు అధికారులు తెలిపారు. మరోవైపు నిరసనకారులు మాత్రం పోలీసులు అతిగా బలప్రయోగం చేశారని ఆరోపించారు. ఈ ఘటనలకు సంబంధించి రాళ్ల దాడులు, ప్రభుత్వ ఆస్తుల ధ్వంసంపై కేసులు కూడా నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు.

**ఉద్యమం ఎందుకు మొదలైంది?**

ఇటీవల జరిగిన జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షల ప్రశ్నాపత్రాల లీకేజీలు, పరీక్షల నిర్వహణలో జరిగిన అవకతవకలు, విద్యార్థుల భవిష్యత్తుపై ఏర్పడిన అనిశ్చితి ఈ ఉద్యమానికి ప్రధాన కారణంగా మారాయి. దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు ప్రభావితమయ్యారని ఉద్యమకారులు ఆరోపిస్తున్నారు. పరీక్షల వ్యవస్థలో సమూల సంస్కరణలు చేపట్టాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

**పార్లమెంట్ పరిసరాలు కోటను తలపించిన భద్రత**

పార్లమెంట్ సమావేశాల నేపథ్యంలో ముందస్తుగానే న్యూఢిల్లీ జిల్లాలో భారతీయ నాగరిక సురక్షా సంహిత ( బి ఎన్ ఎస్ ఎస్ ) సెక్షన్ 163 కింద నిషేధాజ్ఞలు అమలు చేశారు. పార్లమెంట్ చుట్టూ బహుళస్థాయి భద్రతా వలయాన్ని ఏర్పాటు చేశారు. సీఆర్పీఎఫ్, పారామిలిటరీ బలగాలు, ఢిల్లీ పోలీసులు, పార్లమెంట్ భద్రతా సిబ్బంది భారీ సంఖ్యలో మోహరించారు. కీలక కూడళ్ల వద్ద బారికేడ్లు ఏర్పాటు చేసి ప్రతి వాహనాన్ని తనిఖీ చేశారు. కొన్ని మెట్రో స్టేషన్లలో కూడా ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టారు.

**పార్లమెంట్‌లోనూ దుమారం**

రాజధానిలో జరిగిన ఈ పరిణామాలు పార్లమెంట్ సమావేశాల్లోనూ ప్రతిధ్వనించాయి. నిరసనల అంశంపై అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా పరీక్షల వ్యవస్థను మరింత పటిష్ఠంగా, లోపరహితంగా రూపొందిస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే కొన్ని అరెస్టులు జరిగాయని, పరీక్షా విధానంలో సంస్కరణలకు ప్రభుత్వం చర్యలు ప్రారంభించిందని పేర్కొన్నారు.

**"పొగలో కనిపించింది కేవలం రహదారి కాదు... వేలాది యువత కలలు"**

ఢిల్లీ వీధులను కమ్మేసిన తెల్లని పొగ మధ్య పరుగులు తీస్తున్న యువకులు... కళ్లలో మంటతో రోడ్డుపై విలవిల్లాడుతున్న విద్యార్థులు... ఒకరినొకరు లాక్కెళ్తూ సురక్షిత ప్రాంతాలకు చేరవేస్తున్న స్నేహితులు... బారికేడ్లను పట్టుకుని తమ ఆవేదనను గట్టిగా వినిపిస్తున్న యువత... ఈ దృశ్యాలు దేశవ్యాప్తంగా కోట్లాది మందిని కలచివేశాయి. ఒకవైపు చట్టవ్యవస్థను కాపాడాల్సిన బాధ్యత ఉందని పోలీసులు చెబుతుండగా, మరోవైపు తమ భవిష్యత్తుపై ఆందోళనతో వీధుల్లోకి వచ్చామని విద్యార్థులు చెబుతున్నారు. ఈ పరిణామం దేశంలో విద్యా వ్యవస్థ, పరీక్షల నిర్వహణ, ప్రజాస్వామ్య నిరసనలపై విస్తృత చర్చకు దారితీసింది.

**రాజకీయంగా వేడెక్కిన ఢిల్లీ**

ఢిల్లీలో జరిగిన ఘటనలు దేశ రాజకీయాలను ఒక్కసారిగా వేడెక్కించాయి. లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, పలువురు ఎంపీలతో కలిసి ప్రధానమంత్రి నివాసం వెలుపల ధర్నా నిర్వహించారు. "దేశ యువతతో ఇలా వ్యవహరించడం సరైంది కాదు. వారి భవిష్యత్తుపై ప్రభుత్వం సమాధానం చెప్పాలి" అని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ నేత జైరాం రమేశ్, హోంమంత్రి అమిత్ షా పార్లమెంట్‌లో ఈ ఘటనపై ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. శరద్ పవార్ జంతర్ మంతర్ వెళ్లి గాయపడిన విద్యార్థులను పరామర్శించారు. సమాజ్‌వాదీ పార్టీ నేత అఖిలేశ్ యాదవ్ ప్రజాస్వామ్యంలో నిరసన హక్కును అణచివేయరాదని పేర్కొన్నారు.

**దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా ఘటన**

ఢిల్లీలో జరిగిన పరిణామాలు దేశవ్యాప్తంగా చర్చకు దారితీశాయి. ఒకవైపు శాంతియుత నిరసన హక్కును గౌరవించాలని పౌరసంఘాలు కోరుతుండగా, మరోవైపు చట్టాన్ని ఉల్లంఘించే చర్యలను సహించబోమని ఢిల్లీ పోలీసులు స్పష్టం చేశారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ రాజధానిలో భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. ఉద్యమకారులు తమ డిమాండ్లు నెరవేరే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని ప్రకటించగా, ప్రభుత్వం చర్చల ద్వారా పరిష్కారానికి ప్రయత్నిస్తున్నట్లు సమాచారం.

– ప్రత్యేక కథనం పెళ్లకూరు జర్నలిస్టు
విజె గోను నవీన్ కుమార్.











## స్వార్థ ప్రయోజనాల కోసమే ఈ.ఎన్.సీ బాలు నాయక్ పై నిరాధారమైన ఆరోపణలు

### ఏపీ పంచాయతీరాజ్ ఇంజినీర్ల అసోసియేషన్ ప్రతినిధుల ఖండన



**అనంతపురం– సూర్య వాస్తవం :** నిజాయతీకి నిలువెత్తురూపమైన ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖ ఈ.ఎన్.సీ బాలునాయక్ పై కొందరు స్వార్థ ప్రయోజనాలతోనే నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నట్లు ఏపీ పంచాయతీ రాజ్ ఇంజినీర్ల అసిసియేషన్ జిల్లా అధ్యక్షుడు కె.లక్ష్మీనారాయణ, జనరల్ సెక్రటరీ గోపాల్ నాయక్, ట్రెజరర్ పాండురంగారెడ్డి, డీఈఈలు జింకల కృష్ణజ్యోతి, బీబీఎన్ ప్రసాద్, నాగేంద్రకుమార్, తిరుమలరెడ్డి, లక్ష్మీనారాయణ, వరప్రసాద్, నళిని, ఓబులదాస్, ఏఈఈలు సంగీత, గాయత్రీ, భాస్కర్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. అనంతపురంలోని జిల్లా పరిషత్ క్యాంపస్ లో గల పంచాయతీరాజ్ సబ్ డివిజన్ -1 కార్యాలయంలో మంగళవారం సాయంత్రం వారు విలేకర్లతో మాట్లాడారు. ఈ.ఎన్.సీ బాలు నాయక్ పై చేసిన ఆరోపణలన్నీ అబద్ధమని పేర్కొన్నారు. గిరిజన కుటుంబం నుంచి వచ్చిన బాలు నాయక్ నీతి నిజాయతీతో పని చేసి..అత్యున్నతమైన ఈ.ఎన్.సీకి ఎదిగారని కొనియాడారు. ఈ విషయం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నత స్థాయి నుంచి కింది స్థాయి వరకు అందరికీ తెలుసన్నారు. అయితే కొందరు తమ స్వార్థ ప్రయోజనాల కోసం, గిరిజన కుటుంబం నుంచి వచ్చిన బాలు నాయక్ పై కుట్రపన్ని, తప్పుడు ఆరోపణలు చేయడం దుర్మార్గమన్నారు. ఆయన ఎంత నిజాయితీ పరుడో ప్రభుత్వ పెద్దలకు కూడా తెలుసన్నారు. ఆయన ఎదుగుదలను చూసి ఓర్వలేకనే అర్థరహిత మైన ఆరోపణలు చేయటం ఎంత వరకు సమంజసమని వారు ప్రశ్నించారు. ప్రభుత్వ నిబంధనలు పాటించడం, ప్రభుత్వ విధి విధానాలను పాటిస్తూ.. పరిపాలన చేయడం, రాష్ట్రాభివృద్ధిలో తమ శాఖను ముందంజలో నిలబెట్టడంలో ఆయన ఎంతగానో శ్రమించారని వివరించారు. తన స్వార్థం కోసం ఎప్పుడూ పని చేయ లేదని, ఎక్కడా ఏ విధమైన అవినీతి చేయలేదని స్పష్టం చేశారు. విధి నిర్వహణలో కొందరు అవినీతిపరులు, మరికొందరు అక్రమార్కులకు సహకరించకుండా కఠినంగా వ్యవహరించడం వల్లే ఇప్పుడు ఆయనపై ఇలా కుట్ర, కుతంత్రాలు పన్ని తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఉన్నతాధికారులు, ప్రభుత్వ ఆదేశాలను పాటించడం బాలు నాయక్ చేసిన తప్పా అని ప్రశ్నించారు. జరిగిన పనులకు సంబంధించి పంచాయతీ రాజ్ శాఖలో ఉన్న నిధులను బట్టి క్రమబద్ధంగా బిల్లులు ఇవ్వడం ఈ.ఎన్.సీ పనితీరుకు నిదర్శనంగా పేర్కొన్నారు. ఈ.ఎన్.సీగా బాలు నాయక్ కాకుండా ఇంకెవరున్నా.. శాఖ ప్రతిష్ట దిగజార్చేవారన్నారు. కాంట్రాక్టర్ పని పూర్తి చేసి, వాటికి సంబంధించిన బిల్లు ఎంటర్ అయితే ఆ వెంటనే డబ్బులు మంజూరు చేసి కాంట్రాక్టర్లను ఆదుకున్నారని తెలిపారు.

2014-19 సంవత్సరాల మధ్య కాలం టీడీపీ హయాంలో చేసిన సిమెంట్ రోడ్లు పనులకు బిల్లులు చెల్లించకుండా పనులపై క్వాలిటీ కంట్రోల్ బృందాలతో తనిఖీలు చేయించి రికవరీ పెట్టించడంలోనూ కీలక పాత్ర పోషించారంటూ నిరాధారమైన ఆరోపణలు చేయడం వెనుక ప్రభుత్వం దృష్టిలో చెడ్డ చేయడానికి పథకం ప్రకారం ఇలా కుట్రలు చేస్తూ తప్పుడు కథనాలు రాయి స్తున్నట్లు నిప్పులు చెరిగారు. ఒక గిరిజన తెగకు చెందిన వ్యక్తి అత్యున్నత స్థాయిలో ఉండడం చూసి ఓర్వలేక.. ఇలాంటి నీచ, నికృష్ణమైన ఆలోచనలతో కథనాలు రాయించడం వెనుక..కేవలం ఈ.ఎన్.సీ బాలు నాయక్ ఎదుగుదలను అడ్డుకోలేరని తేల్చిచెప్పారు. 2014-19 లో జరిగిన పనులపై అప్పటి ఈ.ఎం.సీ సుబ్బారెడ్డి, అప్పటి మంత్రి పెద్దిరెడ్డి ఆదేశాల మేరకు క్వాలిటీ కంట్రోల్ బృందాలతో విచారణ వేయించినట్లు గుర్తు చేశారు. అంతటితో ఆగక అప్పటి ఏజెన్సీలపై విపరీతమైన ఒత్తిడి తెచ్చి బిల్లులు వాయిదా వేయించినట్లు ఆరోపించారు. ఆ తరువాత ప్రభుత్వానికి తమ అసోసియేషన్ ద్వారా వాస్తవ పరిస్థితి విన్నవించాక 2014-19లో జరిగిన ఎంజీఎన్ఆర్ జీఎస్, ఎస్డీఎఫ్ పనులకు ఇంజినీర్లపై ఏ విధమైన క్రమశిక్షణ లేకుండా బాలు నాయక్ ఎన్డీఏ ప్రభుత్వానికి రిపోర్టు పంపించి, వాటన్నింటినీ డ్రాప్ చేయించినట్లు వెల్లడించారు.

అనేక కీలక విభాగాలను ఈ.ఎన్.సీ తన దగ్గరే పెట్టుకుని సీఈలు ఉత్సవ విగ్రహాలుగా మార్చేసారన్న ఆరోపణలను అసోసియేషన్ ప్రతినిధులు తప్పుబట్టారు. ఇది శుద్ధ అబద్ధమని కొట్టిపారేశారు.

# బాలకృష్ణకు గాయం..
# ఆరోగ్య పరిస్థితిపై పవన్ కల్యాణ్ ఆరా

- గాయపడిన నందమూరి బాలకృష్ణ త్వరగా కోలుకోవాలని పవన్ కల్యాణ్ ఆకాంక్ష
-బాలయ్య ఆరోగ్య పరిస్థితిపై అధికారుల ద్వారా ఆరా తీసిన ఉప ముఖ్యమంత్రి
ఆయనకు కండరాల గాయం అయిందని తెలిసిందన్న -
-పవన్ ఇప్పటికే బాలయ్యను పరామర్శించిన చంద్రబాబు, లోకేశ్, జూనియర్ ఎన్టీఆర్



హిందూపురం ఎమ్మెల్యే, ప్రముఖ నటుడు నందమూరి బాలకృష్ణ త్వరగా కోలుకోవాలని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆకాంక్షించారు. 'చీదీఖ111' చిత్ర షూటింగ్‌లో బాలకృష్ణ స్వల్పంగా గాయపడిన నేపథ్యంలో పవన్ కల్యాణ్ స్పందించారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా ఒక ప్రకటన విడుదల చేశారు. బాలకృష్ణ ఆరోగ్య పరిస్థితి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నానని, ఆయనకు కండరాల గాయం అయిందని తెలిసిందని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. "బాలకృష్ణ గారు త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను" అని ఆయన తన పోస్టులో తెలిపారు. ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్, కుటుంబ సభ్యులు జూనియర్ ఎన్టీఆర్, నందమూరి కల్యాణ్ రామ్ కూడా బాలకృష్ణ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అభిమానులు సైతం తమ అభిమాన నటుడు త్వరగా కోలుకుని, తిరిగి సెట్స్‌పైకి రావాలని సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెడుతున్నారు.

# మళ్లీ కామెడీ ట్రాక్‌లోకి అల్లరి నరేశ్..
# హీరోయిన్‌ను పరిచయం చేసిన మేకర్స్



విలక్షణ నటనతో, కంటెంట్ ఆధారిత చిత్రాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటుడు అల్లరి నరేశ్, మళ్లీ తన ట్రేడ్ మార్క్ కామెడీ జానర్‌లోకి అడుగుపెడుతున్నాడు. అల్లరి నరేశ్ కథానాయకుడిగా నటిస్తున్న 65వ చిత్రం 'రంభ ఊర్వశి మేనక'. చంద్రమోహన్ చింతడ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా నుంచి మేకర్స్ మంగళవారం ఓ కీలక అప్‌డేట్ ఇచ్చారు. చిత్రంలోని 'నా కంటి మీద కునుకే' పాట ప్రోమోను విడుదల చేయడంతో పాటు, ఈ సినిమాలో కథానాయికగా సురభి నటిస్తున్నట్లు అధికారికంగా ప్రకటించారు ."'రంభ ఊర్వశి మేనక' చిత్రం నుంచి అందమైన సురభిని పరిచయం చేస్తున్నాం. ప్రేమను సెలబ్రేట్ చేసే 'నా కంటి మీద కునుకే' పాట ప్రోమో ఇప్పుడు మీ కోసం" అంటూ నిర్మాణ సంస్థ హాస్య మూవీస్ సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. రేపు (జూలై 22) పూర్తి లిరికల్ వీడియోను విడుదల చేయనున్నట్లు తెలిపింది. ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 4న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు స్పష్టం చేసింది. కొంతకాలంగా 'నాంది', 'ఇట్లు మారేడుమిల్లి ప్రజానీకం' వంటి సీరియస్ చిత్రాలతోనూ ప్రేక్షకులను మెప్పించిన అల్లరి నరేశ్, ఈ సినిమాతో పూర్తిస్థాయి వినోదాన్ని పంచేందుకు సిద్ధమవుతున్నాడు. 'కామెడీ గోస్ కాస్మిక్' అనే ఆసక్తికరమైన ట్యాగ్‌లైన్‌తో వస్తున్న ఈ చిత్రం ఫాంటసీ కామెడీ జానర్‌లో రూపుదిద్దుకుంటోంది. స్వర్గం, అప్సరసలు వంటి అంశాలతో ముడిపడిన ఈ కథలో అల్లరి నరేశ్ మార్క్ కామెడీ పుష్కలంగా ఉంటుందని చిత్రవర్గాలు చెబుతున్నాయి. ఇటీవల విడుదలైన ఫస్ట్-లుక్ పోస్టర్ కూడా సినిమాపై అంచనాలను పెంచింది. స్వర్గంలోని మెట్లపై కూర్చుని, చేతిలో రంభ, ఊర్వశి, మేనక పేర్లున్న తాళపత్రంతో స్టైలిష్‌గా కనిపించిన నరేశ్ లుక్ ఆకట్టుకుంది. ఆకాశంలో అప్సరసలు విహరిస్తున్న ఈ పోస్టర్, ఒక సరికొత్త కాస్మిక్ ఎంటర్‌టైనర్‌ను ప్రేక్షకులకు పరిచయం చేయబోతోందనే సంకేతాలిచ్చింది. అన్నపూర్ణ స్టూడియోస్, హాస్య మూవీస్ పతాకాలపై రాజేష్ దండా, నిమ్మకాయల ప్రసాద్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. నరేశ్, వెన్నెల కిశోర్, శ్రీనివాస్ రెడ్డి, మురళీధర్ గౌడ్ వంటి ప్రముఖ హాస్యనటులు కీలక పాత్రల్లో నటిస్తుండటంతో థియేటర్లలో నవ్వులు ఖాయమనిపిస్తోంది. రామ్ రెడ్డి సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, చైతన్ భరద్వాజ్ సంగీతం సమకూరుస్తున్నారు. చోటా కే ప్రసాద్ ఎడిటర్‌గా, బ్రహ్మ కడలి ప్రొడక్షన్ డిజైనర్‌గా వ్యవహరిస్తున్నారు. భారీ తారాగణం, అనుభవజ్ఞులైన సాంకేతిక బృందంతో వస్తున్న ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో మంచి అంచనాలే ఉన్నాయి.




# రేపు 'చెన్నై లవ్ స్టోరీ' ప్రీ రిలీజ్ ఈవెంట్...
## ముఖ్య అతిథిగా మెగాస్టార్

- జూలై 22న ఘనంగా జరగనున్న ప్రీరిలీజ్ వేడుక
- ముఖ్య అతిథిగా హాజరుకానున్న చిరంజీవి
- జూలై 24న థియేటర్లలోకి రానున్న చిత్రం





విడుదలకు సిద్ధమవుతున్న 'చెన్నై లవ్ స్టోరీ' చిత్రం ప్రీ-రిలీజ్ వేడుకకు మెగాస్టార్ చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. జూలై 22న నిర్వహించనున్న ఈ వేడుకకు ఆయన రాక ఖరారు కావడంతో సినిమాపై అంచనాలు భారీగా పెరిగాయి. ఈ చిత్రం జూలై 24న థియేటర్లలో ప్రేక్షకులను పలకరించనుంది. ఈ మెగా ఈవెంట్‌తో చిత్ర ప్రమోషన్లు మరింత ఊపందుకోనున్నాయి. మెగాస్టార్ చిరంజీవి ఈ కార్యక్రమానికి విచ్చేస్తున్నారనే వార్తతో అభిమానుల్లో నూతనోత్సాహం నెలకొంది. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఈ అంశం ట్రెండింగ్‌గా మారింది. ఈ వేడుకకు సంబంధించిన వేదిక, ఇతర వివరాలు తెలుగు సినీ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. సినిమా విడుదలకు కేవలం రెండు రోజుల ముందు ఈ గ్రాండ్ ఈవెంట్‌ను నిర్వహించడం ద్వారా చిత్రాన్ని ప్రేక్షకుల్లోకి బలంగా తీసుకెళ్లాలని చిత్ర బృందం భావిస్తోంది. చిరంజీవి రాకతో ఈ వేడుక మరింత ప్రత్యేకంగా నిలవనుంది. కిరణ్ అబ్బవరం, శ్రీగౌరిప్రియ హీరోహీరోయిన్లుగా రవి నంబూరి ఈ చిత్రాన్ని తెరకెక్కించగా, మణిశర్మ సంగీతాన్ని అందించారు.



# 'ఈ గాయం అంత తేలిగ్గా మానదు'..
# ఫైనల్ ఓటమిపై మెస్సీ ఎమోషనల్

- ఫైనల్ ఓటమిపై మెస్సీ భావోద్వేగ స్పందన-గాయం మానేందుకు సమయం పడుతుందని వ్యాఖ్య
- జట్టు చేసిన పోరాటం, అభిమానుల మద్దతు గుర్తుండిపోతాయంటూ పోస్ట్
- జట్టు సహచరులపైనా ప్రశంసలు-స్పెయిన్‌కు అభినందనలు తెలిపిన మెస్సీ



ఫిఫా ప్రపంచకప్ ఫైనల్లో ఓటమి బాధ ఇంకా వెంటాడుతోందని అర్జెంటీనా దిగ్గజం లియోనెల్ మెస్సీ భావోద్వేగంగా స్పందించాడు. స్పెయిన్ చేతిలో తుది పోరులో ఓడిపోవడం తీవ్ర వేదన కలిగించిందని, ఆ గాయం మానేందుకు సమయం పడుతుందని పేర్కొన్నాడు. అయితే టోర్నీలో జట్టు చేసిన పోరాటం, అభిమానుల మద్దతు జీవితాంతం గుర్తుండిపోతాయని చెప్పాడు. న్యూజెర్సీలో జరిగిన ప్రపంచకప్ ఫైనల్లో స్పెయిన్ అదనపు సమయంలో చేసిన ఏకైక గోల్‌తో అర్జెంటీనాపై 1-0తో విజయం సాధించింది. ఫెర్రాన్ టొరెస్ చేసిన గోల్‌తో స్పెయిన్ ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచింది. వరుసగా రెండో ప్రపంచకప్ టైటిల్ సాధించాలన్న అర్జెంటీనా ఆశలు ఈ ఓటమితో అడియాశలయ్యాయి. అలాగే కెరీర్‌కు మరో ప్రపంచకప్‌ను జోడించాలన్న మెస్సీ కల కూడా నెరవేరలేదు. ఫైనల్ అనంతరం తొలిసారి సోషల్ మీడియాలో స్పందించిన 39 ఏళ్ల మెస్సీ.. "ఈ బాధ చాలా పెద్దది. ఈ గాయం మానేందుకు సమయం పడుతుంది. అయినా ఈ టోర్నీలో మాకు దక్కిన మంచి జ్ఞాపకాలను ఎప్పటికీ మర్చిపోలేం. చివరి వరకు పోరాడిన మ్యాచ్‌లు, దేశం మొత్తం ఇచ్చిన అండ, జట్టు శ్రమ మమ్మల్ని మరోసారి ప్రపంచ అత్యుత్తమ జట్లలో ఒకటిగా నిలబెట్టాయి" అని పేర్కొన్నాడు. జట్టు సహచరులపై కూడా మెస్సీ ప్రశంసలు కురిపించాడు. వరుసగా రెండు ప్రపంచకప్ ఫైనల్స్‌కు చేరడం చిన్న విషయం కాదని చెప్పాడు.

అభిమానుల నుంచి వచ్చిన ప్రేమ, శుభాకాంక్షలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపాడు. దేశాన్ని మరోసారి ఒక్కటిగా నిలబెట్టగలిగినందుకు గర్వంగా ఉందని పేర్కొన్నాడు. ప్రపంచకప్ గెలిచిన స్పెయిన్‌కు కూడా అభినందనలు తెలియజేశాడు. 39 ఏళ్ల మెస్సీ 2030 ప్రపంచకప్‌లో ఆడే అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయి. అయితే అంతర్జాతీయ ఫుట్‌బాల్‌కు వీడ్కోలు గురించి మాత్రం ఇప్పటివరకు ఎలాంటి ప్రకటన చేయలేదు.



# 2027 వన్డే వరల్డ్‌కప్‌కు
# రవిశాస్త్రి డ్రీమ్ టీమ్ ఇదే!

**దక్షిణాఫ్రికా, జింబాబ్వే, నమీబియా ఉమ్మడి వేదికలుగా 2027 ప్రపంచకప్**
**సీనియర్లు, జూనియర్ల కాంబినేషన్ తో జట్టును ఎంపిక చేసిన రవిశాస్త్రి**
**రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలకు చోటు**

2027 ఐసీసీ వన్డే ప్రపంచకప్‌కు ఇంకా సమయం ఉన్నప్పటికీ, టీమిండియా స్క్వాడ్‌పై ముందస్తు చర్చలు ఊపందుకున్నాయి. దక్షిణాఫ్రికా, జింబాబ్వే, నమీబియా ఉమ్మడి వేదికలుగా జరగనున్న ఈ మెగా టోర్నీ కోసం టీమిండియా మాజీ హెడ్ కోచ్ రవిశాస్త్రి తన 15 మంది సభ్యుల డ్రీమ్ టీమ్ ను ప్రకటించారు. సీనియర్ల అనుభవం, యువకుల ఆవేశాన్ని సమతుల్యం చేస్తూ ఈ జట్టును రూపొందించినట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీల వన్డే భవిష్యత్తుపై అనేక ఊహాగానాలు వస్తున్నప్పటికీ... 2027 వరల్డ్‌కప్‌లో వీరిద్దరు భారత్‌కు అత్యంత కీలకమని రవిశాస్త్రి అభిప్రాయపడ్డారు. ఐసీసీ మెగా టోర్నీల్లో వీరి అనుభవం జట్టుకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఇక శుభ్‌మన్ గిల్‌కు కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించగా, ఓపెనర్ యశస్వి జైస్వాల్‌ను కూడా జట్టులోకి తీసుకున్నారు. రవిశాస్త్రి ఎంచుకున్న పేస్ దళంలో జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్, మహ్మద్ షమీలతో పాటు సీనియర్ స్వింగ్ బౌలర్ భువనేశ్వర్ కుమార్‌కు చోటు దక్కడం విశేషం. సౌతాఫ్రికాలోని సీమ్, బౌన్స్ పిచ్‌లపై ఈ అనుభవజ్ఞులైన పేసర్లు ప్రత్యర్థులను దెబ్బతీయగలరని రవిశాస్త్రి పేర్కొన్నారు. అయితే, మరోవైపు హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ మాత్రం భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రసిద్ధ్ కృష్ణ, హర్షిత్ రాణా వంటి యువ పేసర్లను ప్రోత్సహిస్తున్నారు.

రవిశాస్త్రి ఎంపిక చేసిన 2027 వన్డే వరల్డ్‌కప్ టీమిండియా జట్టు: శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, శ్రేయస్ అయ్యర్, రిషభ్ పంత్, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్, జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్, మహ్మద్ షమీ, భువనేశ్వర్ కుమార్.

# సూళ్లూరుపేట ప్రభుత్వ ఆసుపత్రిలో

# డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయాలి!

- లేకపోతే కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ ధర్నాకు సిద్ధం
- తిరుపతి డిసిసి అధ్యక్షుడు బాల గురువం బాబు
- కిడ్నీ బాధితులకు చెన్నై, నెల్లూరు ప్రయాణ భారం తొలగించాలి



**దొరవారిసత్రం– సూర్య వాస్తవం :** సూళ్లూరుపేట ప్రభుత్వ వైద్యశాలలో తక్షణమే డయాలసిస్ సెంటర్‌ను ప్రారంభించి,స్థానిక కిడ్నీ బాధితులను ఆదుకోవాలని తిరుపతి జిల్లా కాంగ్రెస్ కమిటీ డిసిసి అధ్యక్షుడు బాల గురువం బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సూళ్లూరుపేటలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

**"దూర ప్రాంత ప్రయాణాలతో పేదల నరకయాతన"**

సూళ్లూరుపేట నియోజకవర్గ పరిధిలో వందలాది మంది కిడ్నీ వ్యాధిగ్రస్తులు ఉన్నారని,స్థానికంగా డయాలసిస్ సౌకర్యం లేకపోవడంతో వారంతా వారానికి రెండు మూడు సార్లు నెల్లూరు,తిరుపతి, చెన్నై వంటి సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.నిరంతరం ప్రయాణాలు చేయడం వల్ల పేద,మధ్యతరగతి రోగులకు తీవ్ర శారీరక శ్రమతో పాటు ఆర్థికంగా కోలుకోలేని భారం పడుతోందన్నారు.

**"చర్యలు తీసుకోకపోతే ఆందోళనలు తప్పవు"**

ప్రజల అత్యవసర ఆరోగ్య అవసరాలను దృష్టిలో




ఉంచుకుని ప్రభుత్వం స్పందించి,సూళ్లూరుపేట ఆసుపత్రిలోనే డయాలసిస్ విభాగాన్ని ఏర్పాటు చేస్తే ఎంతో మంది పేద రోగులకు ఊరట లభిస్తుందన్నారు. ప్రభుత్వం ఈ విషయమై తక్షణమే స్పందించకపోతే, బాధితులను సమాయత్తం చేసుకుని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నాలు, ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు తుమ్మ దేవదానం, తిరుపతి పార్లమెంట్ జనరల్ సెక్రటరీ రమేష్ రెడ్డి, రాష్ట్ర ఓబీసీ ప్రధాన కార్యదర్శి భాస్కర్ రావు, నియోజకవర్గ ఇన్చార్జ్ వెంకట చలపతి, సూళ్లూరుపేట టౌన్ ప్రెసిడెంట్ సునీల్ రెడ్డి,మహిళా నాయకులు కాట్నా శ్వేత,మీజూరు చాముం దేశ్వరితో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంచార జాతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**- ఎమ్మెల్యే విజయశ్రీ**





**దొరవారిసత్రం– సూర్య వాస్తవం :** ఎన్నో ఏళ్లుగా శాశ్వత నివాసాలు లేకుండా ఇబ్బందులు పడుతున్న సంచారజాతుల సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని సూళ్లూరుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విజయశ్రీ పేర్కొన్నారు. ఆమె మంగళవారం నాయుడుపేట పట్టణంలోని అంబేద్కర్ భవనంలో సంచార జాతుల వారితో సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయ మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, అధికారులతో కలసి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు సంచార జాతుల వారు వారి సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్న క్యాంటిన్ సమీపంలో సంచార జాతుల వారికి దుకాణాలు ఏర్పాటు చేసి వారికి అండగా ఉంటామని అర్హులైన ప్రతి ఒక్కరికి నివాస స్థలాలు ఇప్పించేందుకు చర్యలు చేపడ తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్ల,అర్బన్ సీఐ వెంకటేశ్వర్లు, ఆర్ఐ సాయితేజ,టీడీపీ పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ,టిడిపి నాయకులు కట్ట రమణ రెడ్డి,నాయకులు పసల గంగప్రసాద్, పొట్లపూడి రాజేష్,నానబాల సుబ్బారావు,కృష్ణరెడ్డి,రేవతి తదితరులు పాల్గొన్నారు.

# నాయకులకు నిమ్మరసం ఇచ్చి దీక్ష

# విరమింప చేసిన డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం...

## - డాక్టర్ బాలసుబ్రమణ్యంకు భారీగా ర్యాలీగా వచ్చి స్వాగతం పలికిన ఉద్యోగులు...

## - నా ఊపిరి ఉన్నంతవరకు ప్రజాసేవకే అంకితం: డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం

**దొరవారిసత్రం– సూర్య వాస్తవం :** తిరుపతి కో-ఆపరేటివ్ బ్యాంకు ఉద్యోగులు పిఆర్సి తో కూడిన జీతం మంజూరు చేయాలని గత 117 రోజులుగా వినూత్న తరహాలలో నిరసన దీక్షలు చేపట్టారు.టిడిపి రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రత్యేకంగా చొరవ తీసుకొని ముఖ్యమంత్రి చంద్రబాబు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,యువ నేత మంత్రి నారా లోకేష్, రాష్ట్ర సహకార శాఖ మంత్రి అచ్చం నాయుడుల దృష్టికి తీసుకెళ్లి పిఆర్సి తో కూడిన జీతాల మంజూరుకు జీవో విడుదల చేయించారు.ఈ నేపథ్యంలో కోపరేటివ్ బ్యాంకు ప్రధాన కార్యాలయంలో 117 రోజులుగా నిరసన దీక్ష చేపట్టిన ఉద్యోగులకు మంగళవారం సాయంత్రం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి కోడూరు బాలసుబ్రమణ్యం చేతుల మీదుగా నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేశారు.అంతకు మునుపు తిరుపతి కో-ఆపరేటివ్ బ్యాంకు ఉద్యోగులు డాక్టర్ కోడూరు సుబ్రహ్మణ్యంను భారీ ర్యాలీగా వచ్చి స్వాగతం పలికారు.కో-ఆపరేటివ్ బ్యాంకు ఉద్యోగులను ఉద్దేశించి డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ తిరుపతి కోపరేటివ్ బ్యాంకు ఉద్యోగులందరూ ఎవరో కాదని,ఆ కుటుంబ సభ్యులతో సమానమని వారికి ఏ సమస్య వచ్చినా నా సొంత సమస్యగా భావించి పరిష్కరించేందుకు నా శాయశక్తుల కృషి చేస్తానని హామీ



ఇచ్చారు. బ్యాంకు ఉద్యోగులు నిరసన దీక్ష చేపట్టిన ఏడవ రోజు తాను అక్కడికి వచ్చినప్పుడు వెంకటేశ్వర స్వామి సాక్షిగా ఇచ్చిన మాటను 117వ రోజు నిలబెట్టుకోవడం ఎంతో గర్వంగా ఉందని చెప్పారు.

ఈ సుదీర్ఘ పోరాట విజయానికి సహకరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,సహకార శాఖ మంత్రి అచ్చం నాయుడు, మంత్రి నారా లోకేష్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.తిరుపతి కోపరేటివ్ బ్యాంక్ లాభాల బాటలో పయనిస్తోందని,బ్యాంకు ఖాతాదారులకు మరింత సత్వరమైన సేవలను అందించేందుకు ఉద్యోగులందరూ కృషి చేయాలని కోరారు. కస్టమర్లతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలని చెప్పారు. తిరుపతి నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి సమస్యలు వచ్చినా నా ఊపిరి ఉన్నంతవరకు వారి సమస్యలను పరిష్కరిం చేందుకే కృషి చేస్తానని ఉద్యోగులందరు ముందు ప్రమాణం చేశారు. ప్రజల సమస్యల మీద పోరాడుతూ ప్రజల కోసమే నిత్యం పరితపిస్తానని డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం పేర్కొన్నారు.డాక్టర్ బాలసుబ్రమణ్యంకు ఘన సన్మానం...జీవో సాధించడానికి విశేషంగా కృషి చేసిన డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం కోఆపరేటివ్ బ్యాంకు ఉద్యోగులు శాలువలతో ఘనంగా సత్కరించారు, కొంతమంది నాయకులు గజ పూలమాలలు వేసి ఘనంగా సత్కరించి ఆయనకు కృతజ్ఞతలు తెలిపి జీవితాంతం మీకు రుణపడి ఉంటామని కన్నీటి పర్యవంతమయ్యారు.ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ రాష్ట్ర నేతలు పుష్పావతి యాదవ్,బుల్లెట్ రమణ,బి జె కృష్ణ యాదవ్, ప్రమోద్ కుమార్,వేషాలమ్మ ఆలయ చైర్మన్ జగదీశ్ రెడ్డి,శెట్టిపల్లి సింగిల్ విండో అధ్యక్షులు నరేష్ రెడ్డి తిరుపతి కోఆపరేటివ్ బ్యాంకు ఉద్యోగ సంఘ నేతలు సురేష్ బాబు,మిట్టపల్లి చంద్రబాబు, ఇతర బ్యాంకు యూనియన్ నాయకులు ఉద్యోగులు పాల్గొన్నారు.మంత్రి నారా లోకేష్ చిత్రపటానికి పాలాభిషేకం.తిరుపతి కోపరేటివ్ బ్యాంక్ ఉద్యోగులకు పిఆర్సి తో కూడిన జీతాలు మంజూరు అయ్యేందుకు కృషిచేసిన రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ చిత్రపటానికి ఉద్యోగులందరూ పాలాభిషేకం నిర్వహించి కృతజ్ఞతలు తెలిపారు. తమకు పిఆర్సి విడుదలకు సహకరించిన టిడిపి రాష్ట్ర సీనియర్ నేత డాక్టర్ కోడూరు బాలసుబ్రహ్మణ్యం కూడా ఘనంగా సత్కరించారు.

# సేవ చేయటంలో ఎంతో ఆనందం ఉంది...!

**- బిటెక్ విద్యార్థిని వైష్ణవి రెడ్డి**



**పత్తికొండ టౌన్ – సూర్య వాస్తవం :** పత్తికొండ యువ స్పందన సొసైటీ ఆధ్వర్యంలో చేస్తున్న సేవా కార్యక్రమాలకు తన వంతుగా ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు తన వంతు చిన్న సహాయం అందించడంలో ఎంతో సంతోషం ఉందని చందోలి గ్రామానికి చెందిన రవి శేఖర్ రెడ్డి కుమార్తె బీటెక్ విద్యార్థిని వైష్ణవి రెడ్డి అన్నారు. మంగళవారం పత్తికొండ మండలం చందోలి మరియు పెండ్లిమాన్ తాండ గ్రామాల.స్కూళ్లలో విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... పిల్లలకు కేవలం చదువు, పోటీ, మెరుగైన జీవితం నేర్పడం కాదు, వారికి తోటి వారి పట్ల దయ, సేవ, బాధ్యత, సహానుభూతి నేర్పడమే నిజమైన విద్య అని తెలిపారు . ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాధవి లత, కిరణ్, చందోలి రవిశేఖర్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

# అనేపూడి, చందనమూడి గ్రామాల్లో ఈ-కేవైసీ తనిఖీ చేసిన తహసీల్దార్ రాజేంద్ర

**దొరవారిసత్రం– సూర్య వాస్తవం :** మండల పరిధిలోని అనేపూడి,చందనమూడి గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన పర్సనల్ డేటా ఈ-కేవైసీ నమోదు కార్యక్రమని దొరవారిసత్రం తహసీల్దార్ రాజేంద్ర క్షేత్రస్థాయిలో నేరుగా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల సచివాలయ సిబ్బంది, రెవెన్యూ అధికారులతో కలిసి లబ్ధిదారుల రికార్డులను తహసీల్దార్ క్షుణ్ణంగా తనిఖీ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.ప్రభుత్వ సంక్షేమ పథకాలు పారదర్శకంగా,అర్హులైన ప్రతి ఒక్కరికీ సకాలంలో అందాలనే దృఢ సంకల్పంతోనే ఈ-కేవైసీ ప్రక్రియను వేగవంతం చేసినట్లు తెలిపారు.గ్రామ ప్రజలందరూ తమ ఆధార్ వివరాలతో ఈ-కేవైసీని సకాలంలో పూర్తి చేసుకోవాలని సూచించారు.ఈ-కేవైసీ నమోదు వేళ ఎదురవుతున్న సాంకేతిక సమస్యలను పరిష్కరిస్తూ,నిర్దేశిత సమయంలోగా శాతాన్ని పూర్తి చేయాలని సచివాలయ,రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు.ఈ పర్యటనలో స్థానిక రెవెన్యూ అధికారులు,విఆర్ఓలు,గ్రామ సచివాలయ సిబ్బంది మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.



# పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలి



గుత్తి – సూర్య వాస్తవం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ముంబైలో విజయ వంతంగా శస్త్రచికిత్స చేయించుకున్న అనంతరం, ఆయన త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలు కొని యథా విధిగా ప్రజాసేవలోని మగ్నం కావాలని,అలాగే ప్రజల పట్ల ఆయనకున్న అంకితభావం మరింత ఉన్నత శిఖరాలకు చేరాలని ఆకాంక్షి స్తూ కర్ణాటక రాష్ట్రంలోని ప్రసిద్ధ పు ణ్య క్షేత్రం శ్రీ కుక్కే సుబ్రహ్మణ్యే శ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగిం ది. ఈ సందర్భంగా శ్రీ సుబ్రహ్మణ్యే శ్వర స్వామి వారి దివ్య ఆశీస్సులు పవన్ కళ్యాణ్ పై ఎల్లప్పుడూ ఉం డి,ఆయనకు ఆయురారోగ్యాలు,వి జయాలు ప్రసాదించాలని మనస్ఫూ ర్తిగా ప్రార్థించాము. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ గుత్తి పట్టణ ప్రధాన కా ర్యదర్శి బోయగడ్డ బ్రహ్మయ్య,రాయ దుర్గం నియోజకవర్గానికి చెందిన అ లివేలు ధరణి కుమార్,యజ్ఞేశ్,దావ గౌడు,మునిస్వామి, రాజేష్, కుళాయప్పశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వారహి నవరాత్రి ఉత్సవాలు



**పామిడి -సూర్యవాస్తవం :** పామిడి మండలం గజరాంపల్లి గ్రామంలో వారహి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. దళిత్‌వాడలోని సుంకుల పరమేశ్వరి అమ్మవారిని వారహిగా అలంకారం చేశారు.మంగళవారం అద్భు తమైన అలంకారం చూసి ఆలయానికి వచ్చిన వందలాది మంది భక్తులు తన్మయత్వంతో ఆనం దోత్సాహం మునిగిపోయారు. పూజారి సుధాకర్ వేకువ ఝామునే అభిషేకాలు, వారహి అష్టోత్తం పూజలు, ద్వాదశ నామ శ్లోకాలు పఠించారు. నివేదన చుసి హారతి గావించి తీర్థ ప్రసాదాలు అందించారు. పామిడి బెస్తవీధి గంగమ్మను వారహి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వారహి అలంకరణతో అమ్మవారిని అవీధి యువకులు అలంకరించి అమ్మవారికి పూజలు చేశారు భక్తాదులు మొక్కులు తీర్చుకోవడానికి పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS ADDRESS : # DOOR NO-4-29-A-19-12-, DONTHI STREET, MADANAPALLI, ANNAMAYYA, CHITTOOR, ANDHRA PRADESH - 517325. CELL : 9885404140 ( ASSOCIATE EDITOR -Mohammad Shafi Ahamad 9948461699 )

# జంతర్ మంతర్ వద్ద ఉద్యమం చేస్తున్న
# ఆందోళనకారులకు ప్రముఖుల మద్దతు

ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఆందోళనకారులపై జరిగిన లాఠీఛార్జ్, పోలీసుల అణచివేత చర్యలను నసీరుద్దీన్ షా తీవ్రంగా ఖండించారు. నసీరుద్దీన్ షా కాక్రోచ్ జనతా పార్టీ  నాయకత్వంలో జరుగు తున్న నిరుద్యోగ వ్యతిరేక విద్యార్థి ఉద్యమాలకు నైతిక మద్దతు ప్రకటించారు. నీట్  పేపర్ లీకేజీలు, పరీక్షల విధానంలో అవకతవకలు వంటి డిమాండ్లపై నిరసనలు తెలుపుతున్న యువతకు ఆయన బాసటగా నిలిచారు....జూలై మధ్యలో, నసీరుద్దీన్ షా, ఆయన సతీమణి రత్న పాఠక్ షా, రచయిత్రి అరుంధతీ రాయ్, ప్రఖ్యాత ఆర్థికవేత్త జయతీ ఘోష్‌లతో కలిసి ఒక ఉమ్మడి ప్రకటన విడుదల చేశారు. నిరాహార దీక్షలు చేస్తున్న వారికి సంఘీభావం తెలుపుతూనే, ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి దీక్షలు విరమించాలని కోరారు.















